www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 డిసెంబర్ 2024
సంపుటి :06 సంచిక : 211 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

● రాష్ట్రంకు చెందిన పలువురు ప్రముఖులు



( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,
డిసెంబర్ 28:

మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు జాతి కన్నీటి వీడ్కోలు పలికింది. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ 2 లో..

## డిసెంబర్ 30 న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

● అసెంబ్లీ సెక్రటరీ


Dr. V. NARASIMHA CHARYULU
Date: 28.12.2024.
LEGISLATURE (LEGN.) SECRETARIAT
D.O.Letter No.305/Legn./2024
Dear Sir/Madam,
Sub: THIRD TELANGANA LEGISLATIVE ASSEMBLY – Second Meeting of the Fourth Session on Monday, the 30th December, 2024 – Intimation – Regarding.
I am to inform you that the Hon'ble Speaker has convened the Second Meeting of the Fourth Session of Third Telangana Legislative Assembly at 10.00 A.M. on Monday, the 30th December, 2024 in the Assembly Hall, Public Gardens, Hyderabad, in exercise of the powers vested in him under second proviso of Rule 16 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly.
I am to request you to make it convenient to attend the meeting.
With regards,
Yours sincerely,
(V. NARASIMHA CHARYULU)
All Members of the Telangana Legislative Assembly.



2 లో..



## ఐటీడీఏ కాంట్రాక్టు సిఆర్టీలను క్రమభద్ధీకరించాలి

● అదిలాబాద్ ఎంఎల్ఏ పాయల్ శంకర్
● అధికారంలోకి వస్తే ఐటీడీఏ సిఆర్టీ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశాడు.
● సిఆర్టీ ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ నేత రితీష్ రాథోడ్

ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 28:
అధికారంలోకి వస్తే ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టి ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ఎమ్మెల్యే పాయాల్ శంకర్ గారు ప్రశ్నించారు. ఉట్నూర్ ఐటీడీఏ ఆఫీసు ఎదుట కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని శనివారం బీజేపీ నేత రాథోడ్ రితీష్ గారితో కలిసి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్తున్న సీఎం నాడు టెంట్ కింద హామీ 2 లో..



## పీజేఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చిన సీఎం రేవంత్ రెడ్డి

వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 28:
మాజీ మంత్రి , ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన ప్రజా నాయకుడు పీజేఆర్ అని సీఎం కొనియాడారు. కార్మిక నాయకుడిగా, మంత్రిగా, సీఎల్పీ నేతగా పని చేసిన పీజేఆర్ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు



● నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
● నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
● ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
● కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

న్యూఢిల్లీ,డిసెంబర్28 వెలుతురు:
ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, 2 లో..



## మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

● సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు
● గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు
● తాజాగా పివికి జరిగిన అవమానంపై సర్వత్రా చర్చ

## కొత్త ఏడాదిలో మరింత దూకుడు

● ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం
● చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
● అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
● హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

2 లో..

హైదరాబాద్,డిసెంబర్28 వెలుతురు:
కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే



ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు



## బొకేల బదులు.. పుస్తకాలు ఇవ్వండి

● బుక్ఫెయిర్ సందర్శించిన గవర్నర్

హైదరాబాద్,డిసెంబర్28 వెలుతురు:
శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడారు. 2 లో..



## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

- రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం

న్యూఢిల్లీ,డిసెంబర్28 వెలుతురు:
రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం 2 లో..

## 5 ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు

● మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
● కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం యేడాదిలోనే సాధించిన అద్భుత విజయం
● ముఖ్యమంత్రి చొరవ, నా కృషికి దక్కిన ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు.
● ఇవ్వాల తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించే రోజు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,
డిసెంబర్ 28:
ఆర్ఆర్ఆర్ తెలంగాణ బిడ్డల భవిష్యత్తుకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందనీ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో ట్రీ బుల్ ఆర్ ను 5




ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు, టెండర్లు పిలిచిన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, ఈనెల 27.12.2024 నుంచే అందుబాటులోకి టెండర్లు వచ్చాయని మంత్రి తెలిపారు, టెండర్ల దాఖలుకు చివరి తేదీ 14.02.2025 (11.30 గంటల) వరకు అని వెంకట్ రెడ్డి తెలిపారు, 14.02.2025 తేదీన టెండర్లు తెరవనున్న జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అని పేర్కొంటూ ఆర్ఆర్ఆర్ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి అనేకసార్లు కేంద్ర రోడ్డు 2 లో..

## ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

● తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం
● అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్



హైదరాబాద్, డిసెంబర్28 వెలుతురు:
దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో 2 లో..



## నాన్నకు ప్రేమతో

● హిమాన్షు పాటకు కెటిఆర్ ఫిదా

హైదరాబాద్,డిసెంబర్28 వెలుతురు:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు.. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



సంస్కారాలు పూర్తయ్యాయి. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో దేశ ప్రముఖులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఇతరప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.అలాగే శని వారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళు లర్పి%శీ% చిన రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన మహోన్నత వ్యక్తిగా పేరుగాంచిన మన్మోహన్ సింగ్ సేవలను. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మంత్రి అంత్యక్రియల్లో సీఎం తో పాటుగా పాల్గొన్నారు,

## డిసెంబర్ 30 న అసెంబ్లీ ప్రత్యేక సమావేశంం

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 28:**

డిసెంబర్ 30న అసెంబ్లీ ప్రత్యేక సమావేశంను నిర్వహించనున్నట్లుగా తెలంగాణ శాసన సభ సెక్రటరీ నరసింహా చార్యులు వెల్లడించారు, సోమవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు, అయితే ఈ అసెంబ్లీ సమావేశంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు సంతాపం తెలిపే కార్యక్రమం ఉండనుంది, ఈ ప్రత్యేక అసెంబ్లీ సమావేశంను గూర్చి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సమాచారం అందిందించినట్టుగా, స్పీకర్ అధ్యక్షతన సమావేశం జరగనుందని పేర్కొంటూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ శాసనసభ సెక్రటరీ నరసింహాచార్యులు తెలిపారు.

## ఐటీడీఏ కాంట్రాక్టు సిఆర్టీలను క్రమభద్ధీకరించాలి

ఇచ్చినప్పుడు రాష్ట్ర పరిస్థితి కనిపించలేదా అని ప్రశ్నించారు. న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. సిఆర్టి ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తీర్చేవరకు సమ్మె విరమించవద్దని, అప్పటి వరకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు ఎవరూ అధైర్య పడద్దని, తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర పార్టీ తరపున త్వరలో గవర్నర్ గారి దృష్టికి తీసుకువెళుతామని భరోసా ఇచ్చారు.

## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

## బొకేల బదలు.. పుస్తకాలు ఇవ్వండి

'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచయితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు చదివితే ఆ ఫీల్ ఉండదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.

## ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.÷ూష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ÷నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ.200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జ యంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనోరంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

**(మొదటి పేజీ తరువాయి..)**

విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

### - మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోథ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేందప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియ లు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహరావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు. 1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియ లు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు.

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ుఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్దరణ చేస్తున్నామని చెప్పారు. డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు. 'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఎ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు.'27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్దరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

# 5 ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు

**(మొదటి పేజీ తరువాయి..)**

రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతులు సమర్పించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు, 2017 లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించినా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వెనకబడ్డ పనులు వెనుక పడ్డాయన్నారు,2023 డిసెంబర్ లో పదవీ చేపట్టిన నాటి నుంచి రీజినల్ రింగ్ రోడ్డు కోసం నిరంతరం కృషి చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి భూసేకరణపై అనేక సార్లు కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించామాని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు, ఓఆర్ఆర్ గేమ్ ఛేంజర్ అయితే, ఆర్ఆర్ఆర్ సూపర్ గేమ్ ఛేంజర్ కాబోతున్నదని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు,తెలంగాణ అభివృద్ధిలో ఆర్ఆర్ఆర్ కీలక భూమిక పోషించబోతున్నదని ఆయన తెలిపారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చేసిన కృషి ఫలించిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు,తెలంగాణలో గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రీజినల్ రింగ్ రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు,అప్పుడే యుటిలిటీ ఛార్జీలు చెల్లిస్తామని లేఖ ఇచ్చుంటే ఈపాటికి రీజినల్ రింగ్ రోడ్డు పట్టాలెక్కేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు,మా ప్రభుత్వం వచ్చాకా నేను స్వయంగా ముఖ్యమంత్రి ని రిక్వెస్ట్ చేసి యుటిలిటీ ఛార్జీల చెల్లిస్తామని లేఖ రాశామనీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



అన్నారు,రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని వివరిస్తే.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పెద్ద మనసు చేసుకొని యుటిలిటీ ఛార్జీలు కూడా కేంద్రమే చెల్లిస్తుందని హామి ఇచ్చారాని చెప్పారు,

### టెండర్ల వివరాలను వెల్లడించిన మంత్రి

**1వ ప్యాకేజీ:**

గిర్మాపూర్ గ్రామం నుంచి రెడ్డిపల్లి గ్రామం వరకు 34.518 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని- 1529.19 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**2వ ప్యాకేజీ:**

రెడ్డిపల్లి గ్రామం నుంచి ఇస్లాంపూర్ గ్రామం వరకు వరకు 26 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1114.80 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**3వ ప్యాకేజీ:**

ఇస్లాంపూర్ గ్రామం నుంచి ప్రజ్ఞాపూర్ వరకు వరకు 23 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1184.81 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**4వ ప్యాకేజీ:**

ప్రజ్ఞపూర్ నుంచి రాయగిరి గ్రామం వరకు వరకు 43 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1728.22 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్.

**5వ ప్యాకేజీ:**

రాయగిరి గ్రామం నుంచి తంగడ్ పల్లి గ్రామం వరకు వరకు 35 కిలోమీటర్లు నాలుగు వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని - 1547.04 కోట్లతో రెండు సంవత్సరాల నిర్మాణ సమయం, 5 సంవత్సరాల మొయింటెనెన్స్ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వివరంగా చెప్పు కొచ్చారు,

## నాన్నకు ప్రేమతో

**(మొదటి పేజీ తరువాయి..)**

మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలైలోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా



ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.

# మణుగూరు లో జరిగిన సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

- బహిరంగ సభ లో నృత్యం చేసిన ఎమ్మెల్యే సాంబశివరావు



**వెలుతురు, ఖమ్మం జిల్లా, డిసెంబర్ 28:**
భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నాడు మణుగురు లో జరిగిన బహిరంగ సభ వేదికపై నృత్యం చేసి కార్యకర్తలను ఉత్తేజ పరిచిన సిపిఐ రాష్ట కార్యదర్శి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు,సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య తదితరులు పాల్గొన్నగా కార్య క్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు తన నటనతో సాం బాశివరావు ఉత్తేజ పరిచారు.

# సీఎం కప్ 2024 లో బంగారు పతకం సాధించిన సాహితి




**వెలుతురు, మిర్యాల గూడ, డిసెంబర్ 28:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 లో 81 కేజీ విభాగంలో బంగారు పతకం సాధించిన గుడుగుంట్ల సాహితి.దుగ్గేపల్లి గ్రామం త్రిపురారం మండలం నల్గొండ జిల్లాకు చెందిన గుడుగుంట్ల సాహితి చీఫ్ మినిస్టర్ కప్- 2024 లో 81 కేజీ విభాగంలో బంగారు పతకం సాధించింది.81 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో బంగారు పతకం సాధించిన గుడుగుంట్ల సాహితీ.

# ఆగివున్న లారీని ఢీకొన్న బైక్

- ఇద్దరు యువకుల దుర్మరణం

**పెద్దపల్లి,డిసెంబర్28( వెలుతురు):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని బంజేరుపల్లి తండా దగ్గర శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రిపేర్ కారణంగా రోడ్డు మధ్యలో ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులను బంజరు ప్లలె గ్రామానికి చెందిన రాజశేఖర్ (28), బానోత్ సంతోష్(26) గా గుర్తించారు పోలీసులు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తోన్నట్లు పోలీసులు తెలిపారు.

# ఐదేళ్లతో విద్యుత్ ఉత్పత్తి సంస్థలు నిర్వీర్యం

- జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి పార్థసారథి



**అమరావతి,డిసెంబర్28( వెలుతురు):**
విద్యుత్ భారాల పాపం వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదే అని పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. గత ఐదేళ్లతో విద్యుత్ ఉత్పత్తి సంస్థలను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారని విమర్శించారు. విద్యుత్ కొనుగోలు పేరుతో హిందూజాకు రూ.1400 కోట్లు ముట్టజెప్పి... కేపీహెచ్‌బీలో 10 ఎకరాలు జగన్ బినామీలు కొట్టేశారని ఆరోపించారు. విద్యుత్ రంగంలో రూ.50 వేల కోట్లు జగన్ అప్పులు పెట్టారని విమర్శించారు. ఒక్క విద్యుత్ రంగంలోనే జగన్ మోహన్ రెడ్డి రూ.1,29,500 కోట్లు నష్టాన్ని పెట్టి వెళ్లారని అన్నారు. 2014 ? 2019లో చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి జగన్ చేతిలో పెట్టి వెళ్లారని మండిపడ్డారు. ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్‌గా సీఎం చంద్రబాబు మార్చారని అన్నారు. పోలవరం 2021లో పూర్తి చేసి ఉంటే విద్యుత్ ఆదా అయ్యేదని తెలిపారు. హిందూజాకు రూ.1400 కోట్లు జగన్ అప్పనంగా ఇచ్చారని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు.

## ఉండేదెవరు... ఊడేదెవరు

# కమలంలో విస్తృత చర్చ

**హైదరాబాద్, డిసెంబర్ 28, వెలుతురు:**
తరాలు మారిన తల రాతలు మారలేదన్నట్టు .. రోజులు, నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణలో బీజేపీ పరిస్థితి మాత్రం మారడం లేదు. రాష్ట్రంలో ఆ పార్టీ బలోపేతం అవ్వడం ఏమో కాని.. ఎంత కాలం గడుస్తున్నా ఇంకా అస్థిత్వ పోరాటంలోనే ఉన్నట్లు కనిపిస్తుంది.. ఉన్న నేతలను కాపాడుకోవడంలోనే రాష్ట్ర నాయకత్వానికి పుణ్యకాలం గడిచిపోతుంది. స్వతహాగా క్యాడర్‌ను, లీడర్లను తయారు చేసుకోలేకపోతున్న బీజేపీ ఇతర పార్టీల నేతల మీద ఆధారపడటం ఆ పార్టీని మరింత అగాధంలోకి నెట్టివేస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రస్తుతం బీజేపీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆ వాదనకు ఊతమిస్తున్నాయి.బీజేపీలో పుట్టి పెరిగిన కాస్తో కూస్తో పేరున్న నేతలను వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. మిగిలిన వారంతా వలస నేతలే.. ఎయిట్ ప్లస్ ఎయిట్(8) కాబినేషన్లో ఉన్న కాషాయ ఎంపీలు, ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే.. బీజేపీ టికెట్‌తో గెలిచి మాజీలైన ప్రజాప్రతినిధులు కూడా వలస వచ్చిన నేతలే.. అలాంటి వారిని కాపాడుకోవడంలో బీజేపీ నాయకత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది. పరిస్థితులను బట్టి కాషాయ నేతలు పార్టీని వీడుతూ తమ దారి తాము చూసుకుంటున్నారు. తాజాగా ఆదిలాబాద్ బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావ్‌తో పాటు ఆయన బంధు, బలగమంతా కాంగ్రెస్ గూటికి చేరుకోవడం ఇప్పుడు బీజేపీలో చర్చానీయంశంగా మారింది.బాపూరావ్ బీజేపీకి గుడ్‌బై చెప్పడంతో రాష్ట్రంలో మరోసారి వలసలు ఊపందుకున్నట్టు కనిపిస్తుంది. తాజాగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఆ పార్టీలను వీడి అధికార కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దాంతో మరోసారి బీజేపీ, బీఆర్ఎస్‌లకు వలసల గుబులు పట్టుకుందంటున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యే పరిస్థితుల్లో వుంది. పదేళ్లు చేసిన తప్పులకు సమాధానాలు చెప్పలేక, ఓటమిని తట్టుకోలేక, కనీసం ప్రతిపక్ష నాయకుడి హోదా బాధ్యతలు నిర్వర్తించలేక కేసీఆర్ ఫామ్ హౌస్‌కే అవుతున్నారు. ఆ ఎఫెక్ట్‌తో ఆ పార్టీ నేతలు, క్యాడర్ సందిగ్ధంలో ఉన్నారు. ఆ క్రమంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పెద్ద ఎత్తున వలసలు పెరుగుతున్నాయి.ఇక మరోవైపు మిషన్ 90, బీసీ ముఖ్యమంత్రి అంటూ ప్రజల్లోకి వెళ్లిన రాష్ట్ర బీజేపీ గత ఎన్నికల్లో ఊహించని విధంగా బొక్కబోర్లా పడింది. గత ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్ వంటి కీలక నేతలంతా బీజేపీని వీడి కాంగ్రెస్ గూటికి చేరుకోవడం ఆ పార్టీకి పెద్ద మైనస్ గా మారింది. రాజకీయ గత్యంతరం లేని కొంత మంది వలస నేతలే బీజేపీని పట్టుకొని ఊగిసలాడుతున్నారన్న టాక్ వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పార్టీ ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపు రావుతో పాటు మరికొంత మంది ఆపార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరడంపై ఆ పార్టీలో ఇప్పుడు హాట్ హాట్ గా చర్చ కొనసాగుతోంది. మరికొంత మంది అదే బాటలో రెడీ అవుతున్నారని బీజేపీ కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయమని చెప్పుకునే ప్రతి సారి నేతలు పార్టీని వీడటం ఆపార్టీ శ్రేణుల్లో నిరుత్సాహాన్ని నింపుతోందంట2019 లో బీజేపీకి నాలుగు ఎంపీ స్థానాలు, ఒకే ఒక్క ఎమ్మెల్యే స్థానం దక్కాయి. ఆ నలుగురు ఎంపీల్లో సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌లకు మాత్రమే గత పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి టికెట్ దక్కింది. ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని, బీఆర్ఎస్ నుంచి వచ్చిన గూడెం నాగేష్‌కు బీజేపీ ఆ స్థానం కేటాయించింది. దాంతో ప్రముఖ ఆదివాసి నేత అయిన బాపూరావ్‌తో పాటు ఆదిలాబాద్ బిజేపీ క్యాడర్ అంతా కాంగ్రెస్‌లో చేరిపోవడంతో? బీజేపీలో ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. సరూర్ నగర్ స్టేడియంలో బీజేపీ భారీ భహిరంగ సభ ఏర్పాటు చేసిన ముందు రోజే కీలక నేతలు పార్టీని వీడటంతో ఆ పార్టీకి షాక్ తగిలినట్లైందికాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు రాష్ట్రంలో ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ గత ఎన్నికల్లో ప్రచారం చేసుకున్నప్పటికీ కీలక నేతలు దూరమయ్యారు. తాజాగా స్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మరోసారి వలసలు మొదలవ్వడంతో ఆపార్టీలో నైరాశ్యం అలుముకుంది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు , కొత్త నేతలు, పాత నేతల పంచాయితీలే ఈ పరిస్థితికి కారణమంటున్నారు. కొత్త నేతలు ఎవరొచ్చినా ఎప్పుడో ఒకసారి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్న ఉద్దేశంతోనే తట్టాబుట్టా సర్దుకుంటున్నారంట. పాత నేతలు కొత్త నేతలను కలుపుకుని పోవడానికి ఇష్టపడటం లేదని, తాము ముందు నుంచి పోరాటాలు చేస్తే.. భోగాలు మాత్రం కొత్త నేతలు అనుభవిస్తున్నారన్న ఫీలింగ్‌తో వారు ఉన్నారంపార్టీలో కొత్త రక్తానికి అవకాశం ఇవ్వాలి, యువతకు పార్టీలో పెద్ద పీట వేయాలనే ఆలోచన ప్రసంగాలకే పరిమితం అవుతుంది తప్ప ఆచరణలో కనిపించడం లేదు. అందుకే ఎన్నికల సమయానికి ఇతర పార్టీల నుంచి వచ్చే నేతలపై ఆధారపడటం, వారికి టికెట్లు కేటాయించడం తమ వెనకబడటానికి ప్రధాన కారణమనే చర్చ ఆ పార్టీలో జరుగుతుంది. ఏదేమైనా పార్టీ అధ్యక్షుడి పంచాయతి, కొత్త పాత నేతల పంచాయితీలు, రాష్ట్ర నాయకత్వం వర్సెస్ ప్రజాప్రతినిధుల మధ్య గ్యాప్.. ఇలా అసలేం జరుగుతుందో అంతుపట్టకుండా తయారైన బీజేపీలో మళ్లీ వలసల పర్వానికి తెర లెగవడం హాట్ టాపిక్‌గా మారింది.

# మూడేళ్లలో అమరావతి పూర్తి



**విజయవాడ, డిసెంబర్ 26, వెలుతురు:**
మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి టీడీపీ కూటమి ప్రభుత్వం సంకల్పించింది. రాజధాని అభివృద్ధికి అయ్యే వ్యయ భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయమని, అమరావతి భూములు అమ్మగా వచ్చే సొమ్మునే రుణాలు తీర్చేందుకు ఉపయోగిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన నారాయణ రాష్ట్ర రాజధాని అమరావతి జోన్7, 10 లే అవుట్ల రోడ్ల నిర్మాణ పనులను రూ.2,723 కోట్లతో చేపట్టేందుకు సీఆర్డీఏ ఆమోదం లభించిందని మంత్రి తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధికై ఇప్పటి వరకూ రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపడం జరిగిందన్నారు. మిగిలిన అభివృద్ధి పనుల్లో కొన్నింటికి ఈ నెలాఖరు లోపు, మిగిలిన వాటికి వచ్చేనెలలోపు ఆమోదం తెల్పి, జనవరి15 లోగా అన్ని పనులకు టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.' ఏ దేశానికైనా, రాష్టానికి కైనా ఒక రాజధాని తప్పని సరిగా ఉంటుంది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేయడం జరిగింది. అమరావతిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి పర్చేందుకు మా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి అభివృద్ధికి అయ్యే వ్యయ భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయడం లేదు. పూలింగ్ ద్వారా రైతుల నుంచి సేకరించిన భూములు అమ్మగా వచ్చే సొమ్ముతోనే అమరావతి అభివృద్ధికై తీసుకున్న రుణాలు తీర్చేందుకు చర్యలు చేపడుతాం. ఈ విషయంలో ఎటువంట అపోహలకు తావులేదు. ఎవరు ఎటువంటి విమర్శలు చేసిన ప్రజలు నమ్మవద్దు. రాష్ట్రంలోని 26 జిల్లాల సమాన అభివృద్ధికి 2014-19 మధ్య కాలంలోనే తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నాం.రాష్ట్ర పునర్విభజనలో భాగంగా రాష్టానికి వచ్చిన పలు కేంద్ర సంస్థలను సమానంగా అన్ని జిల్లాలకు కేటాయించడం జరిగింది. విజయనగం జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని, విశాఖపట్నం జిల్లాకు ఐఐఎం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీని, కాకినాడకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్‌ను, తాడేపల్లిగూడెంకు నిట్‌ను, మంగళగిరికి ఎయిమ్స్‌ను, విజయవాడకు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, తిరుపతికి ఐఐటి, ఐజర్ లను, కర్నూలుకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్, మ్యాన్యుప్రాక్చరింగ్ సంస్థను, అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించడం జరిగిందిఇదే విధంగా విశాఖపట్నంలో టీసీఎస్, గూగూల్ వంటి సంస్థలతో పాటు గత ప్రభుత్వం తరమేసిన లూలూ గ్రూప్‌ను మళ్లీ వెనక్కు తీసుకొస్తున్నాం. కర్నూలులో 350 ఎకరాల్లో డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. రాయలసీమ జిల్లాల్లో మ్యాన్యుప్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తాం. అవకాశం ఉన్న చోటల్లా పోర్టులను అభివృద్ధి పర్చేందుకు చర్యలు చేపడుతాం. పోర్టులు అభివృద్ధి అయ్యే ప్రతి చోటా అమరావతి తరహాలో ల్యాండ్ పూలింగ్ ద్వారా శాటిలైట్ సిటీలను అభివృద్ధి పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని నారాయణ మీడియాకు వెల్లడించారు.' రాజధాని అమరావతిపై వైసీపీ నేతలకు ఇంకా కక్ష తీరలేదా? అమరావతిపై వైసీపీ నేతలు కక్ష కట్టారు. అందుకే ఐదేళ్లు రాజధాని ఊసులేకుండానే పాలించారు. ఇంత త్వరగా అమరావతి అభివృద్ధి పనులు చేపడతామని ఎవరూ ఊహించలేదు. ముఖ్యంగా వైసీపీ నేతలు అసలే నమ్మలేదు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియలో భాగంగా రైతుల భాగస్వామ్యంతోనే రాజధాని నిర్మాణాలు చేపడుతున్నాం. ముఖ్యంగా రాజధాని ప్రాంతానికి వరద తాకిడి వచ్చినా తట్టుకునే స్థాయి నిర్మాణాలు చేపడుతున్నాం. కృష్ణా కరకట్టలను కట్టుదిట్టంగా నిర్మిస్తున్నాం. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షాలు, వరదలొచ్చినా తట్టుకుని నిలబడేలా రాజధాని నిర్మాణం చేపట్టబోతున్నాం.ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతి రూపుదిద్దుకోనుంది. ఐకానిక్ బిల్డింగ్స్‌తో హైకోర్టు, అసెంబ్లీ బిల్డింగ్స్‌కు, ఎలక్ట్రానిక్ అండర్ గ్రౌండ్స్ నిర్మాణాలకు 47 వేల కోట్లకు పైగా పనులకు ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణం, దాని నాణ్యతపై ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దు. రాష్ట్రంలో ఉన్న అన్ని పోర్టుల ప్రక్షాళన ప్రారంభమైంది. రాబోయే రోజుల్లో పర్యాటకంగా పోర్టులను, సముద్ర తీర ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12 కల్లా 1.18 లక్షల టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తి చేసి, ప్రారంభిస్తాం. ఇప్పటికే బ్యాంకు రుణాలు తీసుకుని నాన్ పెర్పార్మింగ్ అస్సెట్స్‌గా మిగిలి పోయిన టిడ్కో గృహాలను పూర్తి చేయడానికి రూ.102 కోట్లను చెల్లించేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. 2014-19 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వంచే 7,01,481 టిడ్కో గృహాలను మంజూరు చేయించి, వాటిలో 5.00 లక్షల గృహాలకు పరిపాలనాపరమైన అనుమతులను కూడా మంజూరు ప్రక్రియ కూడా పూర్తయ్యింది. వాటిలో 4,54,706 గృహాలను గ్రౌండ్ చేయడం జరిగింది. ఇందులో 2019 నాటి 3,13,832 గృహా నిర్మాణాలను ప్రారంభించాం.ప్రతి యూనిట్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మొత్తం రూ.3.90 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించాం. ఇందులో రూ.1.90 లక్షలు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేలా నిర్ణయించడం జరిగింది. అదే విధంగా లబ్దిదారుని వాటాగా చెల్లించాల్సిన సొమ్మును బ్యాంకు రుణంగా ఇప్పించేందుకు చర్యలు చేపట్టాం. కానీ, ప్రభుత్వం మారడంతో ఈ ప్రక్రియను అంతా గందరగోళమైంది. టీడీపీ ప్రభుత్వం టెండర్లు పిలిచి నిర్మాణానికి చేపట్టిన 4,54,706 గృహాలలో కేవలం 2,61,640 గృహాలను మాత్రమే గత ప్రభుత్వం చేపట్టి మిగిలిన వాటిని రద్దు చేయడం జరిగింది. ఆ చేపట్టిన గృహాలను కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదు.ఈ గృహాలలో దాదాపు 77 వేల గృహాలను మా ప్రభుత్వమే పూర్తి చేయడం జరిగింది. లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహాలపై గత ప్రభుత్వం బ్యాంకు రుణాలను తీసుకొని, ఆ సొమ్మును డైవర్ట్ చేసింది. ఫలితంగా ఆయా గృహాలు నాన్ పెర్పార్మింగ్ అసెట్స్‌గా మిగిలిపోయాయి. ఈ సమస్య నుంచి బయటపడాలంటే రూ.102 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఆ సొమ్మును ప్రభుత్వం చెల్లించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. వీటిలో దాదాపు 1.18 లక్షల గృహా నిర్మాణాలను వచ్చే ఏడాది జూన్ 12 కల్లా పూర్తిచేసి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.ఆచార్య నాగార్జున వర్సిటీలో రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 123 మంది పురపాలక కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవన నిర్మాణాల కోసం ఐదు అంతస్తుల వరకు ఎలాంటి అనుమతులు అవసరం లేదన్నారు.

' భవన నిర్మాణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే సరిపోతుంది. లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి రుసుము చెల్లిస్తే అనుమతులన్నీ ఇస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పట్టణాల్లో రోడ్లు, తాగునీరు, వీధిదీపాలు, వరదనీరు, ఘనవ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించాం. పాతపన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలి. నెల్లూరు, కాకినాడ, రాజమండ్రిలో ఘనవ్యర్థాల నిర్వహణకు అనుమతి వచ్చింది. ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో చెత్త సమస్య పరిష్కారమవుతోంది' అని మంత్రి తెలిపారు.బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్ల తక్షణ మరమ్మతులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని అధికారులకు సూచించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని, దీనికి కూడా చట్టబద్ధత తెస్తామన్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా సమీక్షించిన సీఎం బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సామాజిక పింఛన్ల తనిఖీ జరపాలని, అర్హులకే పింఛన్లు అందాలని చంద్రబాబు చెప్పారు.అర్హులకు అందరికీ పింఛన్లు, పథకాలు అందాలన్నది తమ ఉద్దేశమని, ఇదే సమయంలో అనర్హులకు ఫించన్లు ఇవ్వడం సరికాదన్నారు. పింఛన్ల తనిఖీ కార్యక్రమాన్ని కొందరు పింఛన్ల తొలగింపు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై అర్హులైన వారు ఆందోళన పడాల్సిన పనిలేదని సీఎం భరోసా ఇచ్చారు.

# సంపాదకీయం..

## జమిలి జపంలో నిజాలు మరుగు !

రాజకీయాల్లో ఉత్థానపతనాలు సహజం. ఎన్నికల్లో గెలనుపోటములు కూడా అంతే సహజం. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పలు పార్టీలు అలా లబ్ది పొందాయి. ఎపిలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా జగన్..అసమర్థ విధానాలతో ఓటమి చెందారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేక పోయారు. అయినా ఆయనలో ఆత్మపరిశీలన జరగడం లేదు. ఎందుకు ఓడామన్నది తర్కించడం లేదు. అయితే జనసేన అనూహ్యంగా ప్రజల్లో దూసుకుని వచ్చింది. ఇప్పుడు ఓ రకంగా ప్రత్యమా÷–నాయ నేతగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డిప్యూటి సిఎంగా సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు కూడా ప్రజల్లో మంచి పేరును తీసుకుని వస్తోంది. అలాగే తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెల్చుకోలేక పోయింది. ఇది కూడా ఆ పార్టీ అనుసరించిన మూర్ఖ నిర్ణయాల కారణంగానే అని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బిఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా నిస్తేజం పొందింది. అయితే ఆరుసీట్లతో బిజెపి పంటపండింది. ఇక దేశ రాజకీయాల్లోకి పరికిస్తే ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ కొంత పుంజుకోగలిగింది. విపక్షస్థాయికి ఎదిగింది. ఈ ఎన్నికల్లో అధికారం తమదే అని భావించినా..రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నమ్మిక కుదరలేదు. అయితే చెల్లి ప్రియాంక ను మాత్రం ఎంపిగా గెలిపించుకున్నారు. అలాగే ప్రతిపక్షనేత హోదాతో రాహుల్ ఓ పెద్దపదవినే అందుకునే అదృష్టం ఈ యేడాది కలిగింది. ఇకపోతేమరోమారు ప్రధాని పదవి చేపట్టిన మోడీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా గెలిచారు. అధికార పీఠానికి దూరమయినా..ఎన్డీఎ పక్షాల మద్దతుతో ప్రధాని కాగలిగారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. అందుకే బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అయినా దీనిని మోడీ కానీ, బిజెపి కానీ గుర్తించడం లేదు. మోడీ ఆర్థిక విధానాలు, జిఎస్టీ దాడులు ఇలాగా సాగితే జమిలి ఎన్నికలు పెడితే బిజెపి ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇలా రాజకీయ రంగం విషయాని కొస్తే **2024** కొందరికి మధురస్మృతులను మిగిలిస్తే.. మరికొందరికి ఎప్పటికీ మర్చిపోలేని అనుభవాలను నేర్పింది. అహంకారంతో వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ప్రజలు నాయకులకు రుచి చూపించారు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిదికాదనే సందేశాన్ని ప్రజలు ఇచ్చిన సంవత్సరంగా **2024** మిగిలిపోతుంది. అయితే ఇదే సందర్భంలో జమిలి ఎన్నికలపై ఈ యేడు కసరత్తు మొదలయ్యింది. జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అయినా..రాజకీయ సంస్కరణలు లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహించినా లాభం ఉండబోదు. ప్రధానంగా రాజకీయ నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరస్థులు రాజకీయంగా లబ్దిపొందుతున్న వేళ..అలాంటి వారు రాజకీయాల్లో అడుగిడకుండా చేయాలి. ఇకపోతే ఏటా ఎన్నికల్లో డబ్బు ప్రమేయం పెరిగిపోయింది. రాజీయాలను నల్లడబ్బు ప్రభావం చేస్తోంది. వ్యాపార వేత్తలు, చీకటి వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారు. గూండాలు, రైడీలు ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న భారత్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. విఎంత ఖర్చుపెట్టయినా ఎన్నికైతే అధికార పార్టీలోకి ఫిరాయించి డబ్బు సంపాదించవచ్చనే ధోరణి కనిపిస్తోంది. పార్టీ ఫిరాయింపులు విచ్చలవిడిగా మారయి. చట్టంతో అడ్డుకట్ట వేయలేకపోతున్నాం. అందుకే ఇక్కడి నుంచే సంస్కరణ మొదలు కావాలి. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా పార్టీ మారిన వెంటనే వారి సభ్యత్వం ఎవరి ప్రమేయం లేకుండా తక్షణం రద్దయిపోయేలా చట్టం లో సంస్కరణ రావాలి. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడమే సర్వరోగ నివారణి అంటున్న, మోడీ ముందుగా ఇలాంటి సంస్కరణు చేపడితే దేశంతో పాటు ప్రపంచం కూడా హర్షజస్తుంది. అలాగే వరుసగా గెలవడం అన్నది ఓ రికార్డుగా ప్రచారం చేసుకుంటున్నారు. అలా కాకుండా ఒక్కరికి రెండుసార్లు మాత్రమే అవకాశం అన్న చట్టం రావాలి. లేకుంటే గాంధీ కుటుంబం, కెసిఆర్ కటుఉంబం, చంద్రబాబు కటుఉం, లాలూ, ములాయం కుటుంబాలే రాజ్యమేలుతుంటాయి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు ఉండదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. కానీ జమిలి ఎన్నికలు జరిగినప్పటికి లోక్‌సభ, శాసనసభలు ముందే రద్దు కావనే గ్యారంటీ ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడితే ఏదైనా సాధ్యమే. ఎన్నికల్లో ధనబలం నిరోధించేలా, ఒక్కరే పలుమార్లు ఎన్నికయ్యేలా ఉన్న వెసలుబాటును తొలగించాలి. ఇలాంటి ఎన్నికల సంస్కరణలు తక్షణావసరం అని గుర్తించాలి. పారదర్శకమైన పాలనకు బాటలు వెయ్యాలంటే జమిలితో పాటే, ఎన్నికల విధానాన్ని సంస్కరించాల్సి ఉంది. లెక్కకు మించిన కుంభకోణాలతో కోటానుకోట్లు కొల్లగొట్టిన నేతలు చట్టసభల్లో శాసననిర్మాతలుగా మన కళ్లముందే నిలబుడుతున్నారు. చట్టసభల్లో నేరచరితగలవారు, నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు **25** నుంచి **50** శాతానికి ఎగబాకారు. నేరస్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ముందుగా అడ్డుకట్ట పడాలి. అలాగే ఒక్కరే జీవితాంతం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయకుండా చూడాలి. చట్టసభల్లో నేరస్థులకు తావులేకుండా చేయాలన్న సుప్రీం సూచనలు శిరోధార్యం కావాలి. ఎన్నికల వ్యవస్థని సమూలంగా ప్రక్షాళించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే బలమైన అధికారం ఉన్న ఎన్నికల కమిషన్ రావాల్సి ఉంది. కఠినమైన ఎన్నికల సంస్కరణలు అమలు చేసి, ప్రజల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. అప్పుడే జమిలి ఎన్నికలకు వెళితే అర్థం ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం చేస్తున్న వారంతా నిజాయితీగా ఆలోచన చేయాలి. లేకుంటే ప్రజలు ఏదో ఒక సమయంలో వారికి వాతలు పెట్టడం ఖాయం.

# తిరుగులేని నేతగా జనసేనాని

- **2024 ఎన్నికలతో సమర్థనాయకుడిగా అవతరణ**
- **సమస్యల పరిష్కరంలో చొరవతో ప్రజలకు చేరువ**
- **అద్భుత విజయంతో ప్రజానాయకుడిగా పవన్**



**అమరావతి,డిసెంబర్28 వెలుతురు:**
ఈ యేడాది ఎన్నికల్లో అసలుసిసలు హీరోగా పవన్ కళ్యాణ్ అవతరించయారు. గత ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కసీటు గెలిచిన జనసేన..ఈ యేడాది సార్వత్రిక ఎన్నికల్లో విజృంభించింది. దీంతో పవన్ కళ్యాణ్ తిరుగులేని నేతగా ఎదిగారు. ఓ రకంగా చెప్పాలంటే ఎపిలో బలమైన నేతగా పవన్ అవతరించారు. అలాగే ఆయన డిప్యూటి సిఎంగా ప్రజాసమస్యలపై స్పందిస్తూనే, పరిష్కిరం కోసం చేస్తున్న కృషి ప్రజల్లో నిజమైన నేతగా నిలుపుతోంది. తిరుమల లడ్డూ వ్యవహారంతో హిందువుల్లో బలమైన ప్రశ్నించే నేతగా ఎదిగారు. దీంతో దేశ ప్రజల దృష్టిని కూడా పవన్ కళ్యాణ్ ఆకర్షించారు. పవన్ కళ్యాణ్ మాత్రం సనాతన ధర్మాన్ని రక్షించుకోవల్సిన అవసరం ఉందని, తమ పార్టీ సనాతన ధర్మ పరిరక్షణకు కృషిచేస్తుందని బహిరంగంగా ప్రకటించడంతో పాటు తిరుపతిలో ఓ సభ ఏర్పాటుచేసి డిక్లరేషన్ ప్రకటించారు. దీంతో ఏపీలో సనాతన ధర్మ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్‌గా పవన్ కళ్యాణ్ గుర్తింపు పొందారు. ఇతర మతాలను గౌరవిస్తూనే సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవల్సిన అవసరాన్ని ధైర్యంగా చెప్పారు. దేశ స్థాయిలో సనాతన ధర్మ పరిరక్షణకు అవసరమైతే తాను నాయకత్వం వహిస్తాననే రీతిలో సందేశం ఇచ్చారు. 2024 సంవత్సరం పవన్‌కు లక్కీ ఇయర్‌గా చెప్పుకోవచ్చు. 2014లో పార్టీ పెట్టినప్పటి నుంచి 2023 వరకు పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎలాంటి విజయాలను చూడలేదు. కానీ 2024లో తాను ఊహించదానికంటే ఎక్కువ విజయాలను అందుకున్నారు. తనతో పాటు జనసేన పార్టీకి 2014 కలిసొచ్చిందనే చెప్పుకోవాలి.మహారాష్ట్ర ఎన్నికలు దేశం దృష్టిని ఆకర్షించాయి. ఇండియా (మహా వికాస్ అఘాడీ), ఎన్డీయే(మహాయుతి) కూటమి మధ్య హోరాహోరీ పోరు నడిచింది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడంతో శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ నెలకొంది. రెండు కూటములు అధికారంపై ధీమా వ్యక్తం చేశాయి. చివరకు ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించింది. ముఖ్యంగా గతంలో తెలుగు ఓటర్లు ఎక్కువుగా ఉండే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లేదా ఆ పార్టీ మద్దతు దారులు ఎక్కువుగా గెలుపొందేవారు. ఈసారి పవన్ కళ్యాణ్ తెలుగు ఓటర్లు ఎక్కువ ప్రభావం చూపించే నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి మంచి ప్రదర్శన కనబర్చింది. దీంతో పవన్ కళ్యాణ్ ఇమేజ్ తెలుగు రాష్ట్రాలను దాటి జాతీయస్థాయికి వెళ్లింది.

బిజెపిలో కూడా పవన్ కళ్యాణ్ పట్ల కొంత ఆరాధ్యభావం పెరిగింది. మరోవైపు ఎన్డీయే సమావేశాల్లో పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోదీ ప్రశంసలతో ముంచెత్తడం ఆయన ఇమేజ్‌ను దేశ స్థాయిలో మరింత పెంచింది. మొన్నిటి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన 21 శాసనసభ, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలుపొంది జనసేన వంద శాతం విజయం సాధించింది. ఈ ఎన్నికల తర్వాత జనసేన పార్టీ ఉండదని, పవన్ కళ్యాణ్ రాజకీయాలకు పనికిరారంటూ ఎంతోమంది ఎన్నో విమర్శలు చేసినా ఆయన పట్టించుకోలేదు. మాజీ సిఎం జగన్ అయితే పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై ఎకసక్కాలు ఆడారు. వరుస విమర్శలు చేశారు. కానీ అవన్నీ వైసిపికే తగిలి ఆ పార్టీ మట్టికొట్టుకు పోయింది. గత దశాబ్ద కాలంలో రాజకీయంగా పవన్ బాగా పరిణతి చెందారు. ఏవిధమైన వ్యూహాలతో ముందుకెళ్లాలో సరిగ్గా అంచనా వేసుకోగలిగారు. అప్పటి అధికారపక్షం వైసీపీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా, వ్యక్తిగతంగా టార్గెట్ చేసినా వెనక్కి తగ్గలేదు.. ప్రతి విమర్శకు ధీటైన జవాబుఇస్తూ ముందుకుసాగారు. వారాహి యాత్రతో ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వబోనన్న మాటపై చివరివరకు నిలబడుతూ.. బీజేపీ, టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదరడంతో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారు. జనసేనకు సీట్ల కేటాయింపుపై ఎన్నో రకాల విమర్శలు వచ్చినా.. తాను పోటీచేసే అన్ని స్థానాల్లో గెలిచి సత్తా చాటడమే తన ముందున్న కర్తవ్యమంటూ ముందుకెళ్లారు. చివరకు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ముందు వరకు జనసేన ఓ రాజకీయపార్టీ.. ఎన్నికల తర్వాత ఆపార్టీ ఓ శక్తిగా మారింది. పవర్ ఉంటే ఏదైనా చేయ్యొచ్చు.. జనసేన లక్ష్యం చేరుకోవాలంటే పవర్ కావాలంటూ పవన్ కళ్యాణ్ పదేపదే వ్యాఖ్యానించే వారు. ఎన్నికల తర్వాత ఏపీ ప్రభుత్వంలో జనసేన భాగస్వామిగా ఉంది. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పవన్ కళ్యాణ్ మర్చిపోలేదు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా తాను ప్రజాసేవకుడినేనంటూ ముందుకు సాగారు. ప్రభుత్వ పరంగా తీసుకునే నిర్ణయాల్లో ఎక్కడా తొందరపాటు చూపించకుండా.. నిదానంగా ముందుకెళ్తూ.. అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా అభివృద్ధి చేయగలమో ప్రణాళికలు రచించుకుంటూ ముందుకెళ్తున్నారు. తనకు ఇష్టమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తూ.. రాష్ట్రంలో తనదైన మార్క్ పాలనను ప్రజలకు చూపించేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు.

# మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

- **సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనేలేదు**
- **దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్టా ముఖర్జీ**
- **ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నలు**
- **పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?**



**న్యూఢిల్లీ,డిసెంబర్27 వెలుతురు:**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్ఠా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి పివిని అధికారంలో ఉండి కాంగ్రెస్ నిరాదరించింది. మరణిస్తే మర్యాదలు పాటించలేదు. కాంగ్రెస్ కార్యాలయం ముందునుంచే పివి భౌతిక కాయాన్ని పంపించివేశారు. ఓ రకంగా చెప్పాలంటే అత్యంత నీచంగా అగౌరవపర్చిన తీరుచరిత్ర ఎన్నటికీ మరువదు. కానీ అధికారంలో ఉన్న బిజెపి మాత్రం అటు ప్రణబ్ ముఖర్జీని, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌లను సమున్నతస్థాయిలో గౌరవించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాదు...రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, ఉపరాష్ట్రపతి, స్పీకర్ అంతా హాజరౌ గౌరవాన్ని చాటుకున్నాన్నారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్ బోధ్ వరకు మాజీ ప్రధాని అంతిమయాత్ర జరిగింది. అనంతరం అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ ప్రదేశంలోనే స్మారకం నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ తన తండ్రి విషయంలో కాంగ్రెస్ నేతలు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ఆరోపించారు. మన్మోహన్ విషయంలో చూపిన శ్రద్ధ, ప్రేమ, గౌరవం తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ ఎందుకు చూపలేదని శర్మిష్ఠా ముఖర్జీ ప్రశ్నించారు. తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ చనిపోతే కనీసం సీడబ్ల్యూసీ (అచిఅ) సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన ప్రణబ్ ముఖర్జీ అనంతరం దేశానికి రాష్ట్రపతిగా సేవలు చేసినా ప్రయోజనం లేకపోయిందని మండిపడ్డారు. ప్రణబ్ ముఖర్జీకి నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి అధికారికంగా నివాళులు ఎందుకు అర్పించలేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ప్రణబ్ ముఖర్జీ 2020లో మరణించారు. ఆ సమయంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించకపోవడంపై శర్మిష్టా ముఖర్జీ పలు విషయాలు లేవనెత్తారు. నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ ఎందుకు నిర్వహించలేదని అడిగితే.. రాష్ట్రపతిగా చేసిన వారికి అలా చేయరని చెప్పి తనను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి సంతాపం తెలిసేపే ఆ సంప్రదాయం పాటించడం లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తనకు చెప్పారని తెలిపారు. కానీ తన తండ్రి డైరీని చదివితే అది నిజం కాదని తెలిసిందని... గతంలో రాష్ట్రపతి కెఆర్ నారాయణన్‌కు నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించినట్లు అందులో ఉందన్నారు. కనీసం శర్మిష్ట చిన్న విషయానికే ఆవేదన చెందారు. కానీ పివి విషయంలో కాంగ్రెస్ చేసిన దుర్మార్గానికి చరిత్ర ఎన్నటికీ క్షమించదు. చీమూ నెత్తురు ఉన్న ప్రజలు ఈ విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. పివి అంత్యక్రియలు హస్తినలో నిర్వహించకుండా అత్యంత అగౌరవంగా ఆయన భైతిక కాయాన్ని హైదరాబాద్‌కు పంపించిన వైనం దేశ ప్రజలు నేటికీ మరచి పోలేదు.




# శతక్కొట్టిన నితీశ్‌కుమార్ రెడ్డి

## మెల్‌బోర్న్ టెస్ట్‌లో రికార్డు శతకం

**మెల్‌బోర్న్,డిసెంబర్2 వెలుతురు:**
తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో 171 బంతుల్లో తొలి శతకం సాధించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ తొలి బంతి నుంచి నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు. సుందర్‌తో కలిసి భారత ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన నితీశ్ సెంచరీ సమయంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను భారత్ కోల్పోయింది. చివరి వికెట్‌గా సిరాజ్ మాత్రమే ఉన్నాడు. అప్పుడు నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో నితీశ్ 99 పరుగుల మీద ఉండటం.. కమిన్స్, బోలాండ్ కట్టుదిట్టంగా బంతులేయడంతో అభిమానుల్లో ఆందోళన రేగింది. అయితే, సిరాజ్ చక్కటి డిఫెన్స్‌తో ఆడి నితీశ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. బోలాండ్ బౌలింగ్‌లో బౌండరీతో సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డిని అభినందిస్తూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. నితీశ్‌తోపాటు సుందర్ (50) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన అతడు హాఫ్ సెంచరీ సాధించాడు.

క్రీజ్‌లో పాతుకుపోయిన సుందర్ 146 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. అతడి కెరీర్‌లో ఇది నాలుగో హాఫ్ సెంచరీ. సెంచరీ హీరో నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు. నాథన్ లైయన్ బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి 8వ వికెట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. నితీశ్ సెంచరీ పూర్తయ్యాక బ్యాడ్‌లైటింగ్ కారణంగా ఆట నిలిచిపోయింది. అప్పటికి భారత్ స్కోరు 358/9. క్రీజ్‌లో నితీశ్ (105?), సిరాజ్ (2) ఉన్నారు. ఇంకా భారత్ 116 పరుగులు వెనకబడి ఉంది. అయితే, వర్షం వచ్చేయడంతో పిచ్‌ను కవర్లతో సిబ్బంది కప్పేశారు. ఎంతకీ తగ్గకపోవడంతో ఆటను నిలిపేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో మూడో రోజు ఆట ముగిసింది. ఇవాళ భారత్ నాలుగు వికెట్లను కోల్పోయి 193 పరుగులు రాబట్టింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

# పిజెఆర్ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర రావు,
- పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత పి. జనార్దన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శనివారం పిజెర్ 17వ వర్ధంతిని పురస్కరించుకొని హస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్ లకు అనుసంధానంగా ఉన్న పార్క్ లో గల పిజెర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పిస్తూ ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు. ఎం విట్టల్. హస్బెస్టాస్ కాలనీ ప్రెసిడెంట్ నరేష్, మేహారాజ్ హుస్సేన్, ఆర్ భగవంతు రెడ్డి, రాజు, ధర్మారావు, అనంత రాములు, మారెళ్ళ శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, కన్నారావు, చంద్రయ్య, కిరణ్, ఎల్లారెడ్డి, కనకా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు, కార్మికుల జీవితాల్లో పిజెఆర్ చిరస్థాయిగా నిలిచారు...

- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...



**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
పేద ప్రజలు, కార్మికుల జీవితాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత పి.జనార్ధన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకుని బాలానగర్ కాంగ్రెస్ నేతలు పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పరెడ్డి, పులి శివకుమార్ గౌడ్, దళిత నేత మధు మోహన్, రవి ముదిరాజ్, సదా గౌడ్, రవి చంద్ర గౌడ్, బాతుల అనిల్, సత్యాపాల్ రెడ్డి, రామ్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ చేసిన సేవలు మరువలేనివి..

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
దివంగత మాజీ మంత్రి, కార్మిక నాయకుడు పి.జనార్దన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం పీజేఆర్ వర్ధంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లోగల పీజేఆర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు, అభివృద్ధి పనులు మరువలేనివని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత పీజేఆర్ దే అన్నారు. పీజేఆర్ ఆశయాలు యువతకు ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, జి.రవి, భాస్కర్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, సంగమేష్, రవీందర్, ప్రభాకర్, అజామ్, అరుణ, సౌందర్య, పుట్టం దేవి, సరిత, బుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి, కార్మిక పక్షపాతి పి జె ఆర్...

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
దివంగత నేత పిజేఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం మూసాపేట్ వడ్డెర బస్తీలో, గూడ్స్ షెడ్ రోడ్డులో గల పిజేఆర్ విగ్రహానికి మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మిక, పేద ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జనార్దన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, జిల్లా గోపాల్, కర్క రవీందర్, గరిగె తుకారాం, విష్ణు, జెల్ల రాము, డాకయ్య, ఇనుగంటి రాజు, శివశంకర్, రవి సింగ్, వెంకట్ స్వామి, అరుణ్, కృష్ణ, పాండు, నరేష్ , సురేష్, చందు, కొండిబ, నిఖిల్ , ప్రదీప్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి పి జె ఆర్.. టి పి సి సి కార్యదర్శి గాలి బాలాజీ...

**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
దివంగత నేత పేదల పెన్నిధి పి. జనార్ధన్ రెడ్డి పేదల పక్షపాతిగా ఎంతో ఖ్యాతి తెచ్చుకున్నారని టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ అన్నారు. శనివారం పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో పి జె ఆర్ చిత్రపటానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ దివంగత మాజి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతిచెందిన కారణంగా పార్టీ ఆదేశాలు మేరకు సంతాప దినాల ప్రకటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించలేదన్నారు. పిజెఅర్ అంటే కాంగ్రెస్ పార్టీ సైనికుడు అని చివరకి తన మరణం కూడా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినం రోజున పొందిన గొప్ప నాయకుడు అన్నారు. పేద ప్రజల గొంతు తడపడం కోసం సొంత పార్టీ పైనే ఖాళీ బిందెల ప్రదర్శన చేసి పేదల పక్షపాతిగా సీఎల్పీ నాయకునిగా అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అన్నారు. జన్నన్నా.. అంటే నేనున్నా అనే చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, రామారావు, వెంకటేశ్వర్రావు, పి అర్ నాయుడు, మైనార్టీ నాయకులు ముక్దుమ్, రాజేష్ గౌడ్, సాయి లడ్డు, కెపిహెచ్బి డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంగస్వామి, ఉపాధ్యక్షుడు భార్గవ్, సురేష్, అంజి, ప్రసాద్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# పిజేఆర్ సేవలు మరవలేనివి...

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...



**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
మాజీ సీఎల్పీ నేత దివంగత పి.జనార్దన్ రెడ్డి (పిజెఆర్) చేసిన సేవలు మరువలేనివని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శనివారం పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ లోని తన కార్యాలయంలో ఆయన పీజేఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గ నుండి ఐదుసార్లు పిజేఆర్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు, అభివృద్ధి పనులు మరవలేనివని గుర్తు చేశారు. పిజెఆర్ ఆశయాలు యువతకు ఆదర్శం అన్నారు. కార్మిక నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటన్న, సంజీవరావు, సునీల్ యాదవ్, కర్క నాగరాజు, లక్ష్మీనారాయణ, నజీర్ బాయ్, రేష్మ, జెర్రిపాటి రాజు, సోను, అలీ భాయ్, ముస్తఫా, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, జావేద్ భాయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి. జనార్ధన్ రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలి...

## - బండి రమేష్

**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
కార్మికుడి నుండి కార్మిక నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, మంత్రిగా, సిఎల్పి నాయకుడిగా ఎదిగిన పి. జనార్దన్ రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం పిజెఆర్ 17వ వర్ధంతి సందర్భంగా బాలనగర్, మూసాపేట, ఐడియల్ కంపెనీ వద్ద, ఖైరతాబాద్ అభిమానులు ఏర్పాటుచేసిన చిత్రపటాలకు, విగ్రహాలకు బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ రాష్ట్రమంత్రి స్థాయి వరకు ఎదిగిన పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు నేటి



తరం నాయకులకు అనుసరణీయమన్నారు. పి జె ఆర్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ లో కీలక వ్యక్తిగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, సీఎల్పీ నాయకులుగా, ట్రేడ్ యూనియన్ లీడర్ గా , ఎన్నో పదవులు ప్రాతినిధ్యం వహించి ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉండేవారని ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనిది అన్నారు. 2007 డిసెంబర్ 28 న, పీ జే ర్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని బండి రమేష్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, ఆలయ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూంలలో మౌలిక వసతులు కల్పించాలి...

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూంలు అందుకున్న లబ్ధిదారులు వారి ఇండ్ల వద్ద వర్షపు నీరు సెల్లార్లోకి రావడంతో ఇబ్బందులకు గురవుతున్నామని, మంచినీటి, కరెంటు సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే మాధవ రం కృష్ణారావుకి ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు నిజాంపేట్ లోని డబుల్ బెడ్ రూములను నిజాం పేట్ కమిషనర్, అధికారులతో కలిసి నీళ్లలో మునిగిన సెల్లార్ ప్రాంతాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లా డుతూ నిరుపే దలకు డబుల్ బెడ్ రూములు అందించిన ప్రాం తాలలో నీటి సమస్యలు, కరెంట్, డ్రైనేజీ సమస్యలు అన్ని పరిష్క రించి వీలైనంత త్వరగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని, పేదలు నివసిస్తున్న ఇండ్ల



అద్దెలు కట్టుకో లేకపోతున్నారని ఇకనైనా అధికారులు త్వరితగతిన సమస్య లను పరిష్కరించి నిరుపేదలకు ఇండ్ల ను అందించే విధంగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ప ల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనా రాయణ, ఎలక్ట్రికల్ అధికా రులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన..

## - కొడాలి రవికుమార్..

**కూకట్ పల్లి డిసెంబర్ 28 వెలుతురు:**
టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గంలో విశేష స్పందన లభిస్తుందని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కొడాలి రవికుమార్ అన్నారు. శనివారం హైదర్ నగర్ డివిజన్ లోని భాగ్యనగర్ 3వ, ఫేస్ లో రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమన్నారు. అందుకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారని టీడీపీ బీమా సభ్యత్వ నమోదు కార్యకర్తల జీవితానికి భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు వెంకట్, శ్రీధర్, శేఖర్, కృష్ణ , షేశాంక్, మస్తాన్, రాధాకృష్ణ, మోహన్ రావ్, మల్లీశ్వరి, సుబ్బారావు, సత్తిబాబు, కన్నారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి సభ్యత్వం ఉంటే ప్రతి కార్యకర్తకూ ధైర్యం, భరోసా

- తెలంగాణలో టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ...

- నల్లకుంటలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో టిడిపి జాతీయ ప్రచార కార్యదర్శి జె.డి శరత్...



**వెలుతురు, సిటీ కల్చరల్ :**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే ప్రతి కార్యకర్తకూ ధైర్యం, భరోసా ఉంటుందని తెలంగాణ తెలుగు దే శం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబునాయుడు గతంలో హైదరాబాద్ లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమని పార్టీ సభ్యత్వ నమోదుకు యువతి, యువకులు పెద్ద ఎత్తున కదలి వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. శనివారం అంబర్ పేట నియోజక వర్గంలోని నల్లకుంట డివిజన్లలో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. టిడిపి అంబర్ పేట అడహక్ సభ్యులు సత్యనారాయణ, భాను ప్రకాష్, జి.గురుమూర్తిల తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఆవిర్భవించిన టీడీపీ.. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక పక్క పార్టీ బలోపేతం కావటంతో పాటు మరో పక్క రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. తెలుగుదేశం పార్టీ గత నెల అక్టోబర్ లో ప్రా రంభించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఏంతో ఉత్తేజంగా జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం సభ్యత్వం కోసం పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు సభ్యత్వం గడువును ఈ జనవరి నెల ఆకరి వరకు పొడిగించిన విషయాన్ని ఆయన ఈసం దర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణలో పక్క వ్యూహంతో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం జరుగుతుందన్నారు. తెలంగాణలో పార్టీ తరపున కేవలం హడహక్ కమిటి ద్వారానే దాదాపు కేవలం ఒక నెల గడవులోనే దాదాపు 5.లక్షల యాభై వేల పైగా సభ్యత్వాలు జరిగాయని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా నగరంలో ప్రతి నియోజకర్గంలో దాదాపు 20 వేల పైగా సభ్యత్వాలు విషయంలో నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వ నమోదుకు పూను కొని తెలంగాణలో పార్టీ గడువు ఇచ్చిన ఈ గడువును ఇంకా సభ్యత్వం తీసుకుని వారికీ కచ్చితమైన సభ్యత్వం ఉండే లా ప్రతి ఒక్కరూ చూసుకోవాలని సూచించారు. కేవలం ఒక నల్లకుంట డివిజన్లలో కేవలం 5వేలకు పరిమితం కాకుండా నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యత్వం చేరి పించేలా దాదాపు 25వే లు తగ్గకుండా ఉండేందుకు చూసు కోవాలని తెలిపారు. తెలుగు రాష్ట్రా ల్లో మొత్తంగా చెప్పాలంటే 85.లక్ష లకు పైగా సభ్యత్వాలు జరిగాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుకు చేశారు. ఇంకా గడువు దృశ్య తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొ త్త పాత కలయికతో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఉండేలా ప్రణాళికలతో పార్టీ హడహక్ కమిటీ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రూ.100 చె ల్లించి క్రీయాశీల సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమాను పార్టీ కల్పిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు కె.కిరణ్ కుమార్, కె. పరుశు రాం, గోల్నాక కాంటెస్ట్ కార్పొరేటర్ చారి, వెంకటేష్ చౌదరి, నరసింహ గౌడ్, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను అన్ని రకాలుగా ఆదుకోవాలి

### 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని ఐటీ, పారిశ్రామిక మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసిన బీసీ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తమ జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాధించిన తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ నేతృత్వంలో మినిస్టర్ క్వార్టర్స్ లో ఐటీ పారిశ్రామిక మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని కలిశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమకారులను అన్ని విదాలుగా ఆదుకుంటామని కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏనాడు పట్టించుకోలేదని కేవలం కొంతమందికి మాత్రమే అవకాశం కల్పించారని అన్నారు చాలామంది ఉద్యమకారులు కలుద్దామని అపాయింట్మెంట్ కోసం ప్రయత్నించినా కనీసం కన్నెత్తి కూడా చూడలేదు కనీసం ఈ ప్రభుత్వమైన ఉద్యమంలో పాల్గొని రోడ్ల పాలై జీవితాలను ఆగం చేసుకున్న ఉద్యమకారులపై దృష్టి సారించి తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొని వారికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేటి రమేశ్, కిరణ్,రమేశ్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అజయ్, సతీష్,రాకేష్,







**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 28:**
ఏబీవీపీ ఎల్బీనగర్ విభాగ్ లోని పనిచేస్తున్నటువంటి విద్యార్థి నాయకులకు రాష్ట్ర వర్గంలోకి చోటు. సిద్దిపేటలో ఈ నేల 23,24,25, తేదీలలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభల్లో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అజయ్, సతీష్, రాకేష్ గారిని నియమితులైనారు.వీరిని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి గారు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై రాజి లేని పోరాటం చేస్తామన్నారు.విద్యార్థుల సమస్యలని పరిష్కరించాలని, ఈ సంవత్సరం అనేక మంది గురుకుల విద్యార్థులు ప్రభుత్వం చేతగానితనం వల్ల అస్వస్థతకు గురైనారు, ఇకనైనా గురుకుల పాఠశాలలో నాణ్యమైనటువంటి భోజన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని,రెసిడెన్టీయల్ విద్యార్థుల సమస్యలని పరిష్కరించాలని, వెంటనే విద్యార్థులు స్కాలర్షిప్ల విడుదల చేయాలని లేని యెడల విద్యార్థి ఉద్యమ్మాని నిర్మిస్తామని తెలియజేసారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లను రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు చేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి కార్పొరేట్ వ్యవస్థను నిషేధించాలని. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని వారు అన్నారు. మాపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర శాఖ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## ఓయూ ఆర్ట్స్ కళాశాలకు ట్రేడ్ మార్క్ గుర్తింపు దక్కడం పట్ల బీసీ నేత జాజుల లింగంగౌడ్ హర్షం



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**
వంద సంవత్సరాల చరిత్ర గల్గిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల భవనానికి అరుదైన గౌరవం దక్కడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన ఈ భవన నిర్మాణానికి ప్రతిష్టాత్మక భారత ప్రభుత్వ ట్రేడ్ మార్క్ గుర్తింపు లభించడం గొప్ప విషయమని ఇప్పటివరకు దేశంలో కేవలం రెండింటికి మాత్రమే ఈ అరుదైన అవకాశం దక్కిందని ముంబైలోని తాజ్ మహల్ హెూటల్ కు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనాలకు మాత్రమే గుర్తింపు కలిగి ఉన్నదని మూడవదిగా ఆర్ట్స్ కళాశాల నిలవడం చాలా గొప్ప విషయం అన్నారు.

## అంబర్ పేట్ 5 వ వార్డులో సీసీ రోడ్డు పనులు

- కౌన్సిలర్ అనురాధ



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, డిసెంబర్ 28:**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శని వారం నాడు స్థానిక కౌన్సిలర్ బొర్ర అనురాధ , మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 వ వార్డులో ఉన్న తార హెూమ్స్ నుంచి డాక్టర్ హుస్సేన్ ఇంటి వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు, అలాగే మున్సిపల్ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు, అలాగే పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆమె కోరారు, తన వార్డు పరిధిలో ఉన్న అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అనురాధ తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి వార్డు లో కలిగాతిరిగారు,

## బొల్లితండా రాజు నాయక్ కు డాక్టరేట్ పురస్కారం



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 28:**
రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నంది వనపర్తి గ్రామ పరిధిలోని బొల్లి తండా కు చెందిన మాజీ సర్పంచ్ రాజు నాయక్ కు బెంగుళూరు లో జరిగిన కార్య క్రమంలో డాక్టరేట్ పురస్కారం లభించింది. మాజీ సర్పంచ్ రాజ్ నాయక్ కు గత కొంత కాలంగా ప్రజలకు చేసుతున్న సహాయం మరియు సేవ పనుల ద్వారా ఆయన కు బెంగుళూరు లోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీచర్చ్ యూనివర్సిటీ రాజ్ నాయక్ కు డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేశారు, మాజీ సర్పంచ్ రాజు నాయక్ కు డాక్టరెట్ రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,ద

## మల్కోటే పార్కు లో కొత్త బల్బులను ఏర్పాటు చెసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**



హిమాయత్ నగర్ డివిజన్లోని విఠల్వాడిలో ఉన్న మల్కోటే పార్కులో కొన్ని నెలలుగా లైట్లు వెనకపోవడం హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డిస్టిక్ తీసుకురావడం జరిగింది దీనికి వారు వెంటనే స్పందించి హెచ్ఎంటి అధికారులతో మాట్లాడి అక్కడ కొత్త బల్బులను ఏర్పడడం జరిగింది ఈ కార్యక్రమం లో హిమాయత్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడు పర్యవేక్షించడం జరిగింది

## మాడ్గుల ప్రభుత్వ పాఠశాలలో తనిఖీలు చేసిన డీఈఓ సుశిందర్ రావు



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 28:**
రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, విద్యార్థులు ఉన్నత చదువులకు అవసరమైన విద్యను అందించాలని కోరారు, అలాగే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని సుషిందర్ రావు తెలిపారు, జిల్లాలో అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు, అలాగే విద్యార్థులకు సైన్స్ ల్యాబ్, గేమ్స్ మెటీరియల్ లను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని డీఈ ఓ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో జరిగిన సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 28:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమాచార హక్కు చట్టం ముఖ్యులు మాట్లాడుతూ 2023 నుంచి తెలంగాణ రాష్ట్రంతో పాటుగా దేశంలోని అనేక రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు, అలాగే ప్రతి రోజు ఏదో ఒక విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ర్యాలీలు, సభలు, సమావేశాలు, సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు, నూతన సంవత్సరం లో అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సమాచార హక్కు పరిరక్షణ సమితి అధ్యక్షుడు బి, కేశవులు,ఎలక్షన్ వాచ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ధర్మరాజ్ లు తెలిపారు, ఈ కార్యక్రమంలో న్యాయ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు,

## కార్పొరేటర్ చొరువతో అరుణోదయ కాలనీవాసుల సమస్యకు పరిష్కారం.



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 28:**
హయత్ నగర్ డివిజన్ లోని అరుణోదయ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ మాన్ హెూల్స్ చెత్తాచెదారంతో నిండడం వల్ల తరచు మాన్ హెూల్స్ పొంగి దూర్వసనతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత సిబ్బందితో కలిసి భూగర్భ డ్రైనేజ్ మాన్ హెూల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణోదయ కాలనీవాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వెంటనే భూగర్భ డ్రైనేజ్ మాన్ హెూల్స్ శుభ్రం చేయాలని వాటర్వర్కర్స్ సూపర్వైజర్ బాలు నాయక్ కు సూచించారు .ఈ కార్యక్రమ పరిశీలనలో అరుణోదయ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం...

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**



మతిస్థిమితం లేని వ్యక్తి ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాని ఘటన చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి తెలిపిన సమాచారం ప్రకారం... మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామానికి చెందిన వడ్లోల్ల రమేశ్ తండ్రి ఎల్లప్ప, వయసు, 23 సం.లు అను వ్యక్తి ఈ నెల 13న ఉదయం 12:00 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి, తిరిగి ఇంటికి రాలేదని వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనదని వారు తెలిపారు. ఇట్టి వ్యక్తి చామన చాయా రంగు కలిగి యుండి, ఫాంటు షర్టు ధరించి యున్నాడని వారు తెలిపారు. పై ఫొటోలోని వ్యక్తి సమాచారం తెలిసిన చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని వారు తెలిపారు.

# అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి...

### బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు బండి మోహన్ డిమాండ్..



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**
శీతాకాల పార్లమెంటు సమావేశాలలో పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర మంత్రి అమిత్ షా ను మంత్రి పదివి నుండి బర్తరఫ్ చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఎస్సి సెల్ అద్యక్షులు బండి మోహన్ డిమాండ్ చేశారు. ఈ సంధర్బంగా బాగారెడ్డిపల్లి లోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో లో ఏర్పాటు చేసిన సమావేశంలో లో బండి మోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే భారత దేశ ప్రభుత్వం గత 77 యేండ్ల నుండి నడుస్తుందని అన్ని వర్గాల ప్రజల కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని అలాంటి గొప్ప మహనీయుని పార్లమెంటు సాక్షిగా అమిత్ షా హేళన చేస్తూ మాట్లాడడం సరికాదని ధ్వజమెత్తారు. అంబేద్కర్ రచించిన రాగ్యంగం వల్ల పదివి ప్రతిష్టలు పొందిన అమిత్ షా అదే పార్లమెంటు సాక్షిగా ముక్కు నేలకు రాసి అంబేద్కర్ కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే అమిత్ షా ను మంత్రి పదివి నుండి బర్తరఫ్ చేయాలిని లేదంటే బి.ఆర్.ఎస్ పార్టీ అంబేద్కర్ అభిమానుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశం లో బి.ఆర్.ఎస్వీ జహీరాబాద్ నియోజక వర్గ ఇన్చార్జి రాకేష్ , బి.ఆర్.ఎస్ ఎస్సి సెల్ పట్టణ అద్యక్షులు ఎర్రోళ్ల శివప్ప , జహీరాబాద్ నియోజకవర్గ హెూలియ దాసరి నాయకులు టేకుమట్ల గణేష్ , బెడ బుడగ జంగం జహీరాబాద్ నాయకులు చంద్రయ్య , బి.ఆర్.ఎస్ యువ నాయకులు చిన్న , సామెల్ , సతీష్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మాణిక్ రావు...





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలంలోని ఝరాసంఘం కుప్పా నగర్ గ్రామాలలో జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు శనివారం పర్యటించారు. ఈ సంధర్బంగా వారు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశంతో కలిసి మాజి జెడ్పీటీసీ పండరినాత్, ఖలీల్, ఎస్కే సోహేల్ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకుల ఆహ్వానం మేరకు (తేనేటి విందులో ) వారి నివాసాలలో పాల్గొని బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమిష్టి గా పని చేయాలని పిలుపునిచ్చారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్తల కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు పోరాడాలని కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, శంకర్, ప్రభు పటేల్, వెంకట్ రెడ్డి, జగదీశ్వర్, బషీర్ సాబ్, రాజ్ కుమార్, దశ్రత్,రవికుమార్, డాక్టర్ నాగన్న, కప్పానగర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్, ఖలీల్, రాజు , సతీష్ , శ్రీధర్, శిరోమణి, నర్సింలు, సంగమేష్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు...





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**
మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ సిఫార్సు తో మంజూరైన సుమారు 5 లక్షల 89 వేల రూపాయల సియం సహాయ నిధి చెక్కులను శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో న్యాల్ కల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి లతో కలిసి పంపిణీ చేశారు. ఈ రోజు చెక్కులు అందుకున్న వారి పూర్తి వివరాలు రూపాయలలో... 1.ప్రేమ్ దాస్ 60000లు, 2. నాగమణి 60000లు, 3. పి. వెంకట్ 60000లు, 4. జె. వెంకటేశం జె 60000లు, 5. జ్యోతి 60000లు,6.లక్ష్మమ్మ 60000లు, 7.చౌహాన్ పుల్ సింగ్ 60000లు, 8. హాలీమ బేగం 60000లు, 9. చిన్న విఠలగోండ 49000లు, 10.మహ్మద్ రహమ్మత్ అలీ 60000లు యున్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన కల్వకుర్తి విద్యార్థి

### అభినందించిన ప్రిన్సిపల్ నాగమణి, ఫిజికల్ డైరెక్టర్ సింధూజ



**కల్వకుర్తి వెలుతురు డిసెంబర్ 28:**
జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కల్వకుర్తి మహాత్మా జ్యోతిరావు పూలే బిసి బాలికల గురుకుల పాఠశాల పదవతరగతి విద్యార్థిని ఇర్ఫా మహేక్ ఎంపికైంది. నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన హ్యాండ్ బాల్ బాలికల జూనియర్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో నిర్వహించే హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది. తమిళనాడులో నిర్వహించే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో రాష్ట్రం తరఫున ఇర్ఫా మహేక్ ఆడనుంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థి ఇర్ఫా మహేక్ ను ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి, ఫిజికల్ డైరెక్టర్ సిందూజ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, రాష్ట్రానికి మంచిపేరు తేవాలని వారు ఆకాక్షించారు.

## రైతు కుటుంబం ఆత్మహత్య బాధాకరం : కలెక్టర్

**కడప,డిసెంబర్28( వెలుతురు.):**
సింహాద్రిపురం మండలం దిద్దికుంట్ల గ్రామానికి చెందిన రైతు నాగేంద్ర తన భార్య పిల్లలను హతమార్చి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు నలుగురు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. ఈ సంఘటనపై శనివారం పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన మృతదేహాలను పరిశీలించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంఘటన గల కారణాలను పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంలో నష్టం రావడం, గత నాలుగు సంవత్సరాలు గా విపరీతంగా అప్పులు చేయడం వలన నాగేంద్ర అనే రైతు తాను ఆత్మహత్య చేసుకోవడంతోపాటు.. భార్యను, పిల్లలను హతమార్చాడు. కారణం ఏదైనా ఒకే కుటుంబంలో నలుగురు కుటుంబ సభ్యులు బలవన్మరణం చెందడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన అన్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారని, విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. వారి కుటుంబాన్ని కి ఆర్థిక సహాయం చేసే విషయమై నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు.

# బాలికలు చదువుకున్నప్పుడే దేశము అభివృద్ధి అవుతుంది



**వెలుతురు మునుగోడు నియోజకవర్గం డిసెంబర్ 28:**



బెంగళూరుకు చెందిన చైల్డ్ రైట్ అండ్ యు మరియు ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పూరి పడాయి దేశ్ కి భళాయి నాంపల్లి సర్కిల్ కార్యాలయం మర్రిగూడ మండల కేంద్రంలో వాల్ పోస్టర్ను సర్కిల్ ఇన్స్పెక్టర్అనంతుల నవీన్ కుమార్ పోస్టర్ ఆవిష్కరించారు. భారతదేశంలో బాలికలు చదివినప్పుడే బాలికల చదువు పూర్తయినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సగం భాగమైన మహిళలు అన్ని రంగాలలో ముందుకొచ్చినప్పుడే దేశము అభివృద్ధి అవుతుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాలికల చదువుపై ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేయాలని తెలిపారు. ప్రజలు చైతన్యవంతమైనప్పుడే మహిళల పైన దాడులు జరగవని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణారెడ్డి మర్రిగూడ రెవెన్యూ డిపార్ట్మెంట్ తాసిల్దార్ తారక రామాన్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , అదేవిధంగా మహిళా పోలీసు చెందిన అధికారులు శిరీష గీత, రాజపేట తండా మాజీ సర్పంచ్ నూన్ సావాత్ సక్కుబాయి విచ్చు నాయక్ , మర్రిగూడెం సీనియర్ పాత్రికేయులు మహేశ్వరం సతీష్, కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం, గొట్టిముక్కుల ప్రకాష్, వనమాల మహేష్, బొమ్మిడి బిక్షం, పగడాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 28:**
మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు కనీస వేతనం, పెండింగ్ లో ఉన్న పీఎఫ్ చెల్లించాలన్నారు. యూనియన్ నాయకులు స్వామి, నగేష్, ఆజమ్, గౌస్, జనార్ధన్, తదితరులున్నారు.

# మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు మరణం సమాజానికి తీరని లోటు

- టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటి రాష్ట్ర అధ్యక్షులు, సి.హెచ్ అనిల్ కుమార్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి

**నిజామాబాదు వెలుతురు డిసెంబర్ 28:**



మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవ రావు(జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టీ ) శనివారం రోజున ఉదయం తుది శ్వాస విడిచారు. వారి భౌతిక కాయాన్ని ఈరోజు (ఆదివారం) ప్రభుత్వ మెడికల్ కళాశాల నిజామాబాద్ వారికి విద్యార్థుల పరిశోధనల కోసం అందజేయడం ఆదర్శనీయం. వారి నేత్రాలను లయన్స్ క్లబ్ వారికి ఇవ్వటం జరుగుతుంది. పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం శ్రమించారు.హక్కుల కార్యకర్తగా, రాష్ట్ర నాయకునిగా వారు అందించిన సేవలను సమాజం చిరకాలం గుర్తుంచుకుంటదన్నారు. మాధవరావు మరణం సమాజానికి తీరని లోటు. వారి మరణం పట్ల తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సంతాపాన్ని ప్రకటిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, జోహారులు అర్పిస్తున్నది.

# దేవాలయాలు సంస్కార నిలయాలు

## - మురళి గురు స్వామి.



**అనుముల వెలుతురు డిసెంబర్ 28:**
అనుముల మండలం కొట్టాల గ్రామంలో ధర్మరక్ష ఫౌండేషన్ నిర్వహిస్తున్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మురళి రాయప్రోలు గురుస్వామి గారు మరియు ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళి గురుస్వామి మాట్లాడుతూ, దేవాలయాలు సంస్కార నిలయాలని, అటువంటి దేవాలయాలను రక్షించుకోవడం ప్రతి ఒక్క హిందువు బాధ్యత అని అన్నారు. అహల్య నది మధ్యలో వెలసిన గంగ సహిత శ్రీ స్వయంభు భ్రమరాంబ మల్లికార్జున స్వామి చాలా మహిమాన్వితుడని అటువంటి స్వామివారిని శని త్రయోదశి నాడు దర్శించుకోవడం మనందరి పూర్వజన్మ సుకృతం అని, ధర్మ రక్షా ఫౌండేషన్ వారు నాకు ఈ అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ యొక్క క్షేత్రంలో ధర్మ రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్య పూజలు కొనసాగాలని ఇంతటి మహత్కార్యాన్ని నిర్వహిస్తున్న ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ క్షేత్ర పూజారి అయిన చింతకాయల మల్లికార్జున గారు చాలా అదృష్టవంతుడని ఈ యొక్క క్షేత్రంలో ప్రతినిత్యం పూజలు జరగాలని భజన కార్యక్రమాలు జరగాలని, ఇది ఒక యజ్ఞం లా కొనసాగాలని ఆకాంక్షించారు. అనుముల నవీన్ కుమార్ మాట్లాడుతూ ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంచుకొని, ధూప దీప నైవేద్యానికి నోచుకోని దేవాలయాలను పునర్వైభవంలోకి తేవాలని సంకల్పించి ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి విస్తరించి మూతబడిన దేవాలయాలకు పునర్వైభవం తేవడమే ఫౌండేషన్ యొక్క లక్ష్యం అని ఇందుకు గాను ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు కందుకూరి సైదులు ఉపాధ్యక్షులు మేదరి సైదులు





& చింతకాయల అంజి, ట్రెజరర్ కడమంచి నగేష్, గ్రామ పెద్దలు బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి రాంబాబు, దుండిగల వెంకటేశ్వర్లు, చింతకాయల మల్లికార్జున, తోట నారాయణ, బండారు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ను ధ్వంసం చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోండి...

## మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ దుర్శేడ్ అనూప్ కుమార్



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 28:**
కరీంనగర్ నగరపాలక సంస్థ 48వ డివిజన్ పరిధిలోని కమాన్ చౌరస్తాలో పెట్రోల్ బంక్ పక్కన ఉన్న వాణిజ్య సముదాయ భవనం ముందు ఉన్న ఫుట్ పాత్ ను ధ్వంసం చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 48 వ డివిజన్ కార్పొరేటర్ దుర్శెడ్ అనూప్ కుమార్ శనివారం రోజున మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కమాన్ చౌరస్తా ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ ను నేడు వ్యాపార అవసరాల కోసం తొలగించి , కాంక్రీట్ నిర్మాణం చేపట్టి ఫుట్ పాత్ ను ఫ్లోరింగ్ ల మార్చారాని పేర్కొన్నారు.మున్సిపల్ అనుమతి లేకుండా ఫుట్ పాత్ తొలగించి , అక్రమ నిర్మాణం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని , ఫోటో ఆధారాలతో కమిషనర్ కు కార్పొరేటర్ అనూప్ ఫిర్యాదు చేశారు.




# కార్పొరేటర్ రాపర్తి విజయ కుటుంబానికి ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్ ల పరామర్శ





**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 28:**
కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, కరీంనగర్ కార్పొరేటర్లు శనివారం రోజున కరీంనగర్ లోని 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ, బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ లను పరామర్శించారు. కార్పొరేటర్ రాపర్తి విజయ భర్త వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో శనివారం రోజున పెద్దకర్మ సందర్భంగా రాపర్తి విజయ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఏపీలో 'స్మార్ట్ పోలీస్ ఏఐ' వ్యవస్థను వినియోగం

- అమలు చేస్తున్న ఏలూరు జిల్లా పోలీసులు
- పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో లక్ష సీసీ కెమెరాల అనుసంధానం
- డిజిపి ద్వారకా తిరుమల రావు వెల్లడి

**విజయవాడ,డిసెంబర్28( వెలుతురు):**
స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా దేశంలోనే తొలిసారి ఏపీలో 'స్మార్ట్ పోలీస్ ఏఐ' వ్యవస్థను వినియోగిస్తున్నట్లు డిజిపి ద్వారకా తిరుమల రావు తెలిపారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా పోలీసులు ఈ స్మార్ట్ పోలీస్ ఏఐను అమలు చేస్తున్నారు. కేసు నమోదు నుంచి విచారణ వరకూ ఈ స్మార్ట్ పోలీస్ ఏఐ విచారణాధికారికి సహకరిస్తుంది. ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం విజయవాడ పోలీసులు 'ఏఐ వజ్రాస్త్రం' పేరిట ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నారు' అని డీజీపీ తెలిపారు. విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో 2025



మార్చి 31 నాటికి లక్ష సీసీ కెమెరాలు అనుసంధానిస్తామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఇప్పటికే 25 వేలకుపైగా సీసీ కెమెరాలను నేర నియంత్రణకు వినియోగిస్తున్నామన్నారు. గతంతో పోలిస్తే సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ఈ ఏడాదిలో సైబర్ క్రైమ్‌కు సంబంధించి 916 కేసులు నమోదు కాగా.. సుమారు రూ.1,229 కోట్ల మేర నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టు అనేది లేదని.. అలాంటి కాల్స్‌ను ప్రజలు నమ్మొద్దన్నారు. కొత్తగా ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ కేసుల వ్యవహారంలో 'ఈగల్' వ్యవస్థ ప్రజల్లోకి బలంగానే వెళ్తోంది. 10,380 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాల్సిందిగా గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. 'డిప్యూటీ సీఎం భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ రావడంపై విచారణ చేస్తున్నాం. అది భద్రతాపరమైన లోటు కాదని భావిస్తున్నాం. భూకబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడేవారిపై పీడీ యాక్టు నమోదు చేస్తున్నాం. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టుల వ్యవహారంపై ఇప్పటివరకూ 572 కేసులు నమోదయ్యాయి. ఈ తరహా కేసుల్లో నిందితులపై రౌడీషీట్, సైబర్ షీట్‌లను నమోదు చేస్తున్నాం' అని డీజీపీ వెల్లడించారు.

# వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలు వెలికి తీస్తాం

- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు, డిసెంబర్28( వెలుతురు):**
జగన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో భూ సర్వే చేపట్టడంతో వందల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు . ముత్తుకూరులో శనివారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో అసైన్డ్ ల్యాండ్స్, బినామీ పట్టాలు, డీకేటీ భూముల్లో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి దుర్మార్గాలకు ఆంధ్రప్రదేశ్ నెలవైందని అన్నారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేసుకున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిందని చెప్పారు. భూ కుంభకోణం చేసిన వారంతా జైలుకు పోవాల్సిందేనని హెచ్చరించారు. సర్వేపల్లిలో కూడా భూకుంభకోణం పెద్ద ఎత్తులో జరిగిందని... తప్పకుండా అన్నిటిని బయటకు తీస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు.

# కార్పోరేట్ అనుకూల విధానం

- మావోయిస్టుల లేఖ

**రాయ్‌పూర్,డిసెంబర్28( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కార్పొరెట్ వర్గాలకు అనుకూలంగా పనిచేస్తోందని మావోయిస్టులు ఆరోపించారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) సౌత్ సబ్ జోనల్ బ్యూరో సమతా పేరిట సంచలన లేఖను విడుదల చేశారు. అలాగే వారికోసమే రాష్ట్రంలో రోడ్లు, టెలిఫోన్లు, బ్రిడ్జిలు, రైల్వే లైన్స్ సహా పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. సీఎం విష్ణుదేవ్ సాయి ఓ కార్పొరేట్ కు ఏజెంట్ గా పనిచేస్తున్నారని విమర్శించారు. పోలీస్ రిక్రూట్మెంట్ లో గిరిజన యువతకు సడలింపులు ఇవ్వాలనే కెబినెట్ నిర్ణయంపై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. గిరిజన సమాజాన్ని నాశనం చేసే కుట్రను అంతా వ్యతిరేకించాలని నినదించారు. అందుకే పొలాలు, గ్రామాల్లో బాంబులు పెడుతున్నారని తెలిపారు. గిరిజన సమాజాన్ని కాపాడాలంటే ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాలపై బలమైన ఉద్యమం జరగాలి అంటూ లేఖలో రాసుకొచ్చారు .

# సాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ భద్రత తొలగింపు

- తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి సాగర్





**నాగార్జునసాగర్,డిసెంబర్28( వెలుతురు):**
నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ భద్రత తొలగించారు. నాగార్జున సాగర్ డ్యాం తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి వచ్చింది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాం భద్రత కేఆర్ ఎంబీ అధీనంలో ఉండటంతో సీఆర్ పీఎఫ్ బలగాలతో భద్రత నిఘాలో ఉంది.. ఇరు రాష్ట్రాల మధ్య అవగాహన రావడంతో సీఆర్పీఎఫ్ నుంచి భద్రతపరమైన చర్యలను ఎస్పీఎఫ్ అప్పజెప్పారు. బోర్డుకు ఇండెంట్ ఇస్తున్నా తెలంగాణను పదేపదే అడగాల్సి వస్తోందని..13వ గేటు నుంచి తమ వైపు ఉన్న గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం 13వ క్రెస్ట్ నుంచి ఏపీ పరిధిలో మిగతా భాగమంతా తెలంగాణ పరిధిలో ఉన్నది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును ఏపీ బలవంతంగా ఆక్రమించిందని తెలంగాణ కేంద్రానికి ఫిర్యాదు చేయడం వంటి పరిణామాలతో ఎన్నికల సమయంలో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ క్రమంలో సమయంలో కేంద్ర బలగాలు రంగ ప్రవేశంతో కాస్త ఉద్రికత్త తగ్గింది. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ, జలవనరుల శాఖలు రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, కృష్ణా బోర్డుకు చెందిన ఇద్దరు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన కూడా చేశారు. ఐతే ఏపీ పునర్వ్యవస్థీకణ చట్టం ప్రకారం సాగర్ నిర్వహణ తెలంగాణే చూస్తుందని, కాబట్టి వెంటనే ప్రాజెక్టును అప్పగించాలని తెలంగాణ కేంద్రానికి వరుస లేఖలు రాసింది. కేంద్ర హోంశాఖ సూచించిన విధంగా 2023 నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగేలా చూడాలని కోరింది.

# ఫార్ములా ఈ-రేసు కేసు

- కెటిఆర్‌కు ఇడి నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్28( వెలుతురు):**
ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.

# షర్మిళ పొలిటికల్ రిటైర్మెంట్ బెటరా..

**విజయవాడ, డిసెంబర్28( వెలుతురు ):**
వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాలకు వచ్చి తప్పు చేశారా? అన్న కామెంట్స్ కాంగ్రెస్ పార్టీ నుంచే వినపడుతున్నాయి. 2024 ఎన్నికలకు ముందు తెలంగాణ వైఎస్సార కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన అనంతరం ఆమె నేరుగా టీపీసీసీ చీఫ్ అయ్యారు. అయితే వైసీపీ అధినేత జగన్ కు చెక్ పెట్టడానికే ఆమెను అంత పెద్ద పదవిని అప్పగించారని భావించిన సీనియర్ నేతలు ఆమెకు సహకరించడం మానేశారు. ప్రజలు కూడా మొన్నటి ఎన్నికల్లో పట్టించుకోలేదు. ఫలితంగా ఒక్కటంటే ఒక్కసీటు కూడా గెలుచుకోలేకపోయింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయగా పార్టీని బలోపేతం చేస్తారని భావించినా హైకమాండ్ అంచనాలు తప్పయ్యా యి. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కోలుకోలేదన్న దానికి మొన్నటి ఎన్నికలే నిదర్శనమని చెప్పక తప్పదు. షర్మిల రాకతో ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయానికి హైకమాండ్ వచ్చినట్లు తెలిసింది. దీంతో ఆమెను పార్టీ చీఫ్ పదవి నుంచి తప్పించాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సామాజిక వర్గం పరంగా కూడా పార్టీకి ఇబ్బంది కరంగా మారడంతో ఆమెను తప్పించిమరొకరికి ఈ పదవి అప్పగించాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం. వైఎస్ షర్మిల పనితీరుపైన కూడా సీనియర్ నేతల నుంచి కిందిస్థాయి క్యాడర్‌వరకూ అసహనంతో ఉన్నట్లు ఢిల్లీ పెద్దలు గుర్తించారు. పార్టీ కార్యక్రమాలను చేపట్టినా ఎవరికీ సమా?చారం ఇవ్వకుండా అంతా సోలోగానే చేస్తున్నారని, కేవలం తన చుట్టూ ఉన్న కోటరీ నేతలతోనే ఆమె మాట్లాడి కార్యక్రమాలను రూపొందిస్తు న్నారని పార్టీ హైకమాండ్ కు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందడంతో షర్మిలకు పదవి కంటిన్యూ చేయడంపై పార్టీ అధినాయకత్వం పునరా లోచనలో పడిందంటున్నారు. అందుకే కార్యక్రమాలకు కూడా సీనియర్ నేతలు ఎవరూ హాజరు కావడం లేదంటున్నారు. వైఎస్ జగన్ పైన చేసే విమర్శలు కూటమి ప్రభుత్వంపై చేయకపోవడం కూడా వైఎస్ షర్మిలకు మైనస్ అని, బీజేపీతో పొత్తుతో ఉన్న చంద్ర బాబు సర్కార్ పట్ల షర్మిల కొంత సానుకూల ధోరణిని కొనసాగిం చడం పార్టీకి దీర్ఘకాలంలో నష్టమని కొందరు హైకమాండ్ పెద్దలకు




సూచించినట్లు తెలిసింది. దీంతో ఆమెను ఆ ప్లేస్ నుంచి తప్పించి కొత్త వారిని ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు ఢిల్లీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. అయితే ఎవరిని ఎంపిక చేయా లన్న దానిపై మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో ఇకొంత కాలం వెయిట్ చేసి కొత్త పీసీసీ చీఫ్ నేతను ఎంపిక చేస్తారంటున్నారు. మరోవైపు ఇండి కూటమి వైపు జగన్ చూడాలన్నా ఆ ప్లేస్ లో షర్మిల ఉండకూడదన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వ్యక్తమవుతుం దని తెలిసింది. చంద్రబాబు ఎటూ బీజేపీని వదిలి బయటకు రారు. ఈ నేపథ్యంలో ఏపీలో కనీస స్థానాలను కైవసం చేసుకోవాలంటే జగన్ ను మంచి చేసుకోవడం మంచిదన్నఅభిప్రాయంలోనూ కాంగ్రెస్ అధినాయకత్వం ఉంది. షర్మిలను తప్పించి ఆ పదవిలో జగన్ కు కొంత సానుకూలమైన ఉన్న నేతను పెడితే కొంత వరకూ తమ దారికి తెచ్చుకోవచ్చన్నఅభిప్రాయం కూడా ఉంది. జగన్ కుటుంబంలో విభేదాలు తారా స్థాయికి చేరడంతో పాటు అవి ఆస్తి తగాదాలు కావడంతో అన్నా చెల్లెల్లు భవిష్యత్ లో ఒక్కటి కావడం కష్టమేనని, అందుకే మరో నేతకు పగ్గాలు అప్పగిస్తే ఇటు జగన్ తో సఖ్యతను కొనసాగించి వచ్చే ఎన్నికల నాటికి జగన్ పార్టీతో పొత్తుకు అవకాశం కల్పించేలా హైకమాండ్ అడుగులు వేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో ఆయనకు అత్యంత సన్నిహితులైన కాంగ్రెస్ నేతల పేర్లను అదినాయకత్వం పరిశీలిస్తుందని చెబుతున్నారు. అదే జరిగితే ఈసారి కాపు సామాజికవర్గానికి పీసీసీ చీఫ్ పదవి దక్కే అవకాశాలున్నాయన్న లెక్కలు వినపడుతున్నాయి. ఇప్పటి వరకూ బీసీ, ఎస్సీ,బ్రాహ్మణ, రెడ్డి సామాజికవర్గాలకు మాత్రమే పీసీసీ చీఫ్ పదవి అప్పగించారు.తొలి ఏడాది రఘువీరారెడ్డి, తర్వాత సాకే శైలజానాథ్, తర్వాత గిడుగు రుద్రరాజు అనంతరం వైఎస్ షర్మిలను నియమించారు. ఈసారి కాపు సామాజికవర్గానికి ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది. కాపుల్లో సీనియర్ నేతలకు పీసీసీ చీఫ్ పదవి అప్పగిస్తే ఆ ఓటుబ్యాంకు కోసమైనా జగన్ పొత్తుకు ముందుకు వచ్చే అవకాశముందని కూడా హస్తం పార్టీ ఎత్తుగడగా వినిపిస్తుంది. అయితే కాపు సామాజికవర్గంలో అంత బలమైన నేత ఉభయ గోదావరి జిల్లా నుంచే ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో కూడకా ఉంది. ఈ పరిస్థితుల్లో వై?ఎస్ షర్మిలకు త్వరలోనే పదవీ గండం తప్పదన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. వైఎస్ షర్మిలకు అవసరమైతే? ఏఐసీసీలో ఒక పదవి అప్పగించి పీసీసీ చీఫ్ పదవి నుంచి తప్పించాలన్న యోచనలో కూడా నాయకత్వం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద వైఎస్ షర్మిల సోదరుడిపై పోరాటంలో విఫలం కావడంతో ఆమెను తప్పించాలన్న నిర్ణయానికి కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చిందంటున్నారు. మరి ఏం జరుగుతుందోచూడాలి.

# బోనులో నిలబెట్టాలి

**హైదరాబాద్,డిసెంబర్28( వెలుతురు):**
సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారు న్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్ పేరా 6(2)లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభం లో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మం టోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్ట డం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ







సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండవు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేతదారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే%ా% భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి.

# నితీశ్ సెంచరీకి నేతల ఫిదా

- ప్రశంసల వర్షం కురిపించిన చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్28( వెలుతురు):**
ఆస్ట్రేలియా గడ్డపై అద్భుతమైన సెంచరీతో చెలరేగిన తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి మీద అన్ని వైపుల నుంచి ప్రశంసల వర్షం కురస్తోంది. కష్టకాలంలో క్రీజులోకి అడుగుపెట్టి అతడు చేసిన పోరాటం, కంగారూ బౌలర్లకు ఎదుర్కొడ్డి జట్టును ఓటమి నుంచి బయటపడేసిన తీరుకు అంతా ఫిదా అవుతున్నారు. 21 ఏళ్ల కుర్రాడు.. ఎంతో అనుభవం ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా చేయలేని పనిని చేసి చూపించడం, ఆసీస్ బౌలర్లను ఆటాడుకోవడాన్ని అంతా మెచ్చుకుంటున్నారు. నితీష్ సంచలన ఇన్నింగ్స్ మీద ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. గర్వపడేలా చేశావ్ అంటూ తెలుగోడ్ని మెచ్చుకున్నారు. సూపర్బ్ సెంచరీ సాధించిన నితీష్ రెడ్డికి చంద్రబాబు అభినందనలు తెలిపారు. టెస్టుల్లో అత్యంత పిన్న వయసులో శతకం బాదిన భారత మూడో క్రికెటర్‌గా నిలవడం గొప్ప విషయమని ప్రశంసించారు. రంజీలో ఆంధ్ర జట్టు తరఫున ఎన్నో విజయాలు సాధించిన






నితీష్.. అండర్-16లో కూడా అదరగొట్టాడని గుర్తుచేశారు చంద్రబాబు. అతడు తన కెరీర్‌లో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. టీమిండియా తరఫున ఇలాగే చెలరేగుతూ దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌లో ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రులు నారా లోకేశ్, రాంప్రసాద్ రెడ్డి కూడా నితీష్‌ను మెచ్చుకున్నారు. తెలుగు వారి ప్రతిష్టను ప్రపంచ యవనికపై మారుమోగిస్తున్నందుకు అతడికి థ్యాంక్స్ చెప్పారు లోకేశ్. స్వర్ణాంధ్ర ఇలాగే సాధ్యమవుతుందని, అన్ని అడ్డంకులను దాటుకొని దూసుకెళ్తే ఏదైనా సాధ్యమేనని ట్వీట్ చేశారు. ఫాలోఆన్ ప్రమాదంలో ఉన్న భారత్‌ను అద్భుత శతకంతో ఆదుకున్నాడని రాంప్రసాద్ రెడ్డి కొనియాడారు. నితీశ్ మున్ముందు టీమిండియాకు మరిన్ని విజయాలు అందించాలని మంత్రి ఆకాంక్షించారు. తెలుగోడి సూపర్బ్ బ్యాటింగ్‌పై దిగ్గజ ప్లేయర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా స్పందించాడు. టీమ్ కష్టాల్లో ఉన్న టైమ్‌లో నితీష్ ఆడిన తీరు అద్భుతమని.. ఇది అతడికి ఆరంభం మాత్రమేనని ప్రశంసించాడు. నితీష్ బ్యాటింగ్‌లో ఉన్న పాజిటివిటీ, ఫియర్‌లెస్‌నెస్‌ను తాను ఆస్వాదించానని వీవీఎస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చాడు.

# 30 నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

- జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠద్వార దర్శనం
- దర్శనం టిక్కెట్లు ఉన్నవారికే అనుమతి
- 91 కేంద్రాల్లో టోకెన్ల అమ్మకం
- టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి



**తిరుమల,డిసెంబర్28 వెలుతురు:**
తిరుమలలో వైకుంఠఏకాదశి కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి. 2025 జనవరి 10 వైకుంఠఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు అనగా జనవరి 10 నుంచి 19 వతేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. ఈ టికెట్లను ( రూ. 300 .. ప్రత్యేక దర్శనం ) ఇప్పటికే ఆన్ లైన్ లో విడుదల చేశామన్నారు. ఇక శ్రీవాణి దర్శన టికెట్లు జనవరి 10న 1500, మిగిలిన 9 రోజులకు 2000 టికెట్లు మరియు గదుల కోటాను డిసెంబరు 23న ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో తెలిపారు. – ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలకు రూ.300/– ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చని ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. జనవరి13 నుండి 19వ తేదీ వరకు ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తిచేశారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తామని ఈవో తెలిపారు. దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది. భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసిన 10 రోజులలో (జనవరి 10 నుంచి 19 వరకు) విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.. అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం ఉంటుంది. 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితోపాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా క్యాలెండర్లు, డైరీలు బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని భజరంగ దాస్ రోడ్డు, వాసుకీ ఆలయం ప్రక్కనే గల సెక్టారు 6 నందు శ్రీవారి ఆలయం నమూనా కోసం స్థలాన్ని కేటాయించారు. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు ఈ నమూనా ఆలయంలో తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు సేవలు నిర్వహిస్తామని . తిరుమలలో మాదిరిగానే శ్రీవారి కళ్యాణాలు జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. నవంబరు నెలలో శ్రీవారిని 20.35 లక్షల మంది భక్తులు దర్శించుకోగా.. హుండీ ద్వారా రూ.111.30 కోట్లు ఆదాయం సమకూరింది. ఇంకా లడ్డూల ద్వారా రూ. 97.01 లక్షలు ఆదాయం వచ్చింది. 19.74 లక్షల మంది నవంబర్ నెలలో అన్నప్రసాదాన్ని స్వీకరించగా.. 7.31 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

# విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రభుత్వమే భరించాలి

- సూపర్-6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి
- కూటమి ఎన్నికల హామీలు అమలు చేయడం లేదు
- మాజీమంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు



**విశాఖపట్నం,డిసెంబర్28( వెలుతురు):**
విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రభుత్వమే భరించాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. సూపర్–6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రజలపై వేయొద్దని చెప్పారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా..కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతోందని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జనవరి 3వ తేదీన నిరసన చేయాలని ముందు నిర్ణయం తీసుకున్నామని.. కానీ, విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున ఈ కార్యక్రమాన్ని జనవరి 29వ తేదీకు వాయిదా వేశామని తెలిపారు. తెచ్చిన అప్పులను కూటమి సర్కార్ ఏమి చేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. సూపర్–6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. అలాగే సినీ ప్రముఖులపై బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిను, ఇప్పుడూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు సినిమా ప్రముఖులు వెళ్లి కలిశారని చెప్పారు. సినిమా రంగం వాళ్లు అవకాశ వాదులని ప్రజలు అనుకుంటున్నారని విమర్శించారు. సినిమాల బెనిఫిట్ షోలు కావాలని తాను చెప్పను..వద్దని చెప్పను.. ఏ నిర్ణయాన్ని కూడా తాను చెప్పనని బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రశ్నిస్తానని చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇప్పుడు ప్రభుత్వ తప్పులను ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు సార్లు తనను కలిశారని.. పవన్ కల్యాణ్, నారా లోకేష్ కూడా గతంలో తనను కలిశారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నేతలు లేనిపోనివి సృష్టిస్తారని.. మంత్రి శ్రీనివాస్ మీద ఎవరైతే ప్రచారం చేస్తున్నారో వాళ్లనే అడగాలని అన్నారు. శ్రీనివాస్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తమ రాజకీయ ప్రత్యర్థి..శ్రీనివాస్ గెలిచింది.. నా తమ్ముడు మీద అని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ పర్యటనలో నకిలీ ఐపీఎస్ వస్తే ఏం చేస్తున్నారని అన్నారు. తప్పు జరిగితే తోలు తీస్తానన్న పవన్ కల్యాణ్ మాటలు ఏమైపోయాయన్నారు. నకిలీ ఐపీఎస్ అధికారితో పోలీసులు ఫోటోలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అంటే గౌరవం ఉంది..ఆయనకు పదవి వచ్చిన తర్వాత డీజీపీ అనే సంగతి మర్చిపోయారని విమర్శించారు. డీజీపీ తమ ఫోన్ ఎత్తడానికి కూడా భయపడిపోతున్నారని చెప్పారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి అక్కడో మాట.. ఇక్కడో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. జమిలీ ఎన్నికలు వస్తాయని గతంలో చంద్రబాబు చెప్పారని.. తాము ఎప్పుడూ జమిలీ ఎన్నికల గురించి మాట్లాడలేదని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు.

# బిసిలపై మొసలి కన్నీరు ఆపండి

- లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం
- ఎమ్మెల్సీ కవితపై మండిపడ్డ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్,డిసెంబర్28( వెలుతురు):**
బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు శారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన ముసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు. అగ్రకులాల చెప్పు చేతల్లో ఉద్యమాలు చేయాల్సిన కర్మ బీసీలకు లేదన్నారు. లిక్కర్ కేసును జనం దృష్టి మళ్లించడానికి కవిత బీసీ డ్రామాలు ఆడుతున్నారని విమర్శలు గుప్పించారు. లిక్కర్ దందాలో ఆరు నెలలు జైల్లో ఉండొచ్చిన కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నారని.. బీసీ రిజర్వేషన్లు పెంచేది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.'కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని నిలదీశారు. దేశానికి కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా కులగణన జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని తెలిపారు. గిరిజనులు, మైనార్టీలకు12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్.. అప్పుడు బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. పదేళ్లలో బీసీలను ఏనాడు పట్టించుకోలేదని.. ఏ కార్యక్రమాన్ని సరిగా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీ కార్పొరేషన్‌తో పాటు ఇతర కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీసీకు రుణాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదన్నారు. బీసీలపైన బీఆర్ఎస్ పార్టీకి అంత ప్రేమ ఉంటే కులగణనను ఎందుకు ఆహ్వానించలేదని మరో ప్రశ్న వేశారు. కులగణనపైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు పాల్గొనలేదని అన్నారు. సామాజిక, ఉపాధి, విద్యా, రాజకీయంగా బీసీ వాటా కులగణనతో తేలిపోతుందని... దానికి అనుగుణంగా వాటా దక్కుతుందన్నారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నట్లు కవిత ఆరోపణల్లో అర్థం లేదన్నారు. గందరగోళాన్ని సృష్టించడం కోసం ఆమె డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారని.. సభ నిర్వహించడానికి కవిత ఎవరు అంటూ విరుచుకుపడ్డారు. కవిత నాయకత్వంలో జరిగే సభకు బీసీలు ఎవరూ హాజరుకావొద్దని పిలుపునిచ్చారు.

# అన్నా వర్సిటీలో విద్యార్థిపై అత్యాచారం

- మహిళా పోలీస్ అధికారితో సిట్ ఏర్పాటు
- తమిళనాడు ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు ఆదేశం




**చెన్నై,డిసెంబర్28( వెలుతురు):**
అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఘటనపై దర్యాప్తు కోసం మహిళా పోలీస్ అధికారిణులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. అలాగే బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ఆదేశించింది. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగింది. బాధితురాలి ఫిర్యాదుతో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థి సంఘాలతోపాటు ప్రతిపక్షాలు ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాగా, ఈ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి బదిలీ చేయాలంటూ మద్రాస్ హైకోర్టు పిటిషన్ దాఖలైంది. జస్టిస్ ఎస్ఎం సుబ్రమణ్యం, జస్టిస్ వీ లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై శనివారం విచారణ జరిపింది. కేసు దర్యాప్తు కోసం ముగ్గురు మహిళా ఐపీఎస్ అధికారిణులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది. బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే బాధిత విద్యార్థిని చదువు ప్రభావితం కాకుండా చూడాలని, అన్నా యూనివర్సిటీ ఆమె నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది.

# ఈ కార్ రేసులో ప్రభుత్వ ధనం దుర్వినియోగం

- కేటీఆర్‌కు ఈడీ నోటీసులపై ఎంపి రఘునందన్ రావు



**హైదరాబాద్,డిసెంబర్28( వెలుతురు):**
ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. కేటీఆర్ ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేస్ ఎలా నిర్వహించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు చేసిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.. ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు ఆర్బీఐకి చెప్పకుండా మన రాష్ట్ర సొమ్మని దేశ ఫారెన్ కంపెనీల కోసం ఖర్చు పెట్టారని రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ఈడీ నోటీసులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అందుకే కేటీఆర్ పై ఈడీ కేసు నమోదవుతుంది.. విచారణను ఆయన ఎదుర్కోవాల్సి ఉంటుందనితెలిపారు. ఈడీ, మోడీ, బోడి అని నోరు పారేసుకునే టప్పుడు నోరు, ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుంటే మంచిదని కేటీఆర్ కు రఘునందన్ రావు హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్సీ కవిత కూడా ఇలానే మాట్లాడిందని తెలిపారు. తనను అరెస్ట్ చెయ్యి అని ట్విట్టర్‌లో పెట్టిన టిల్లు.. కేసు కాగానే కోర్టుకి వెళ్ళాడని విమర్శించారు. ధైర్యముంటే కేటీఆర్ జైలుకి వెళ్ళాలి.. జైలు లోపల ఎలా ఉంటుందో చూసి రావాలని రఘునందన్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఫార్ములా ఈ–కార్ కేసులో కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఫార్ములా ఈ–కార్ రేసులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందంటూ కేసు నమోదు చేశారు. మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘన కింద ఈడీ, ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా ఈ–కార్ రేసులో ప్రమేయం ఉన్న కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదు చేసింది.


# సోలార్ విద్యుత్ కోసం జగన్ ముడుపులు

- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపణ

**రాజమండ్రి,డిసెంబర్28( వెలుతురు):**
వైసీపీ తప్పుడు విధానాల వల్ల విద్యుత్ చార్జీలు పెరిగాయని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. సోలార్ విద్యుత్ కోసం జగన్ ముడుపులు తీసుకున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో జరిగిన భూముల దోపిడీపై విచారణ జరుగుతుందని అన్నారు. వైసీపీ అక్రమాల వల్లే కూటమి నేతలను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.జగన్ హయాంలో నాసిరకం బొగ్గు కొనుగోలు చేయటం వల్ల ఉత్పత్తి తగ్గిపోతే అధిక ధరలకు కరెంట్ కొన్నారని ఆరోపించారు. విద్యుత్ చార్జీలపై వైసీపీ నేతలు ధర్నాలు చేసేందుకు సిగ్గుపడాలని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లను అధిక రేట్లకు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఇవాళ(శనివారం) ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రాజమండ్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా గోరంట్ల మీడియాతో మాట్లాడుతూ... జగన్ నియంతలా ఏపీని పరిపాలించారని విమర్శించారు. జగన్ ఐదేళ్లలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని మండిపడ్డారు. అన్ని వ్యవస్థలను జగన్ నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో కరెంట్ చార్జీలు తగ్గిస్తామని తెలిపారు. జగన్ తీరు వల్ల పరిశ్రమలు మూతపడ్డాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన పింఛన్లు అందజేశామని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లోనే ఉద్యోగ నియామకాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

# 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్'

## మేకింగ్ టీమ్‌ను అభినందించిన రాజమౌళి



'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం వర్క్ చేసిన టీమ్‌ను ఉద్దేశించి అభినందిస్తూ..దర్శకుడు రాజమౌళి తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. టీమ్ పనితనాన్ని ఆయన మెచ్చుకున్నారు. అందరూ అద్భుతంగా పని చేశారని అన్నారు. 'దాదాపు 13 ఏళ్ల క్రితం ప్రదీప్‌ను కలిశా. ఒక అభిమానిగా అతడు నాకు అప్పుడు తెలుసు. ఈరోజు ప్రదీప్‌తోపాటు వాల్స్ అండ్ ట్రెండ్స్‌లోని అతడి టీమ్ 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం ఎంతో వర్క్ చేశారు. మరో ఫ్యాన్ గర్ల్ శిరీష, వంశీ మంచి టాలెంట్ ఉన్న ఎడిటర్లు. 20టీబీ డేటాలో సరైన ఫుటేజ్‌ను కనుగొనడం అంత సులభమైన విషయం కాదు. సినిమా కంటే డాక్యుమెంటరీ చాలా ఎమోషనల్‌గా ఉందని వస్తోన్న ప్రశంసలే వారి ప్రతిభకు నిదర్శనం. టీమ్ విషయంలో చాలా గర్వంగా ఉన్నా. వీళ్లందరూ మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నా' అని రాజమౌళి పేర్కొన్నారు. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచదేశాలకు వ్యాప్తి చేసిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' . రామ్‌చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం 2022లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ (నాటు నాటు పాటకు) అవార్డు కూడా సొంతం చేసుకుంది. ఈ సినిమా చిత్రీకరణ విశేషాలను తెలియజేస్తూ ఇటీవల చిత్రబృందం 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' అనే డాక్యుమెంటరీ సిద్ధం చేసింది. తాజాగా ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. సినిమాలోని కీలక సన్నివేశాల చిత్రీకరణ, షూటింగ్‌లో చోటుచేసుకున్న సరదా మూమెంట్స్, నటీనటులు, దర్శక నిర్మాతల అనుభవాలతో ఈ డాక్యుమెంటరీ రూపుదిద్దుకుంది. దీనిని చూసిన ప్రతిఒక్కరూ టీమ్‌ను ఎంతగానో మెచ్చుకుంటున్నారు. సినిమాతో పోలిస్తే డాక్యుమెంటరీ ఎంతగానో మనసుని హత్తుకుందని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా, డాక్యుమెంటరీ విభాగంలో ఇది కనుక ఆస్కార్‌కు వెళితే తప్పకుండా అవార్డు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బేబీ బంప్ ఫొటోలతో
# సామ్ హల్‌చల్

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన ఈ సుందరి.. అతి కొద్ది రోజుల్లోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం మంచి ఫామ్‌లో ఉండగానే టాలీవుడ్ నటుడు నాగచైతన్యను ప్రేమపెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకుని సింగిల్‌గా ఉంటోంది. ఈ క్రమంలో సమంతకు సంబంధించిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట షేక్ చేస్తున్నాయి. ఆ ఫొటోల్లో సామ్ బేబీ బంప్ తో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే, అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవిగా తెలిసింది. ఏఐ సాయంతో సమంత బేబీ బంప్ ఫొటోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి కాస్తా వైరల్ కావడంతో నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. నాగచైతన్యతో విడాకుల అనంతరం మాతృత్వాన్ని అనుభవించాలని ఉందంటూ సామ్ అప్పట్లో చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బేబీ బంప్ ఫొటోలు చూసిన వారంతా ఈ విషయాన్నే గుర్తు చేసుకుంటున్నారు.







# మార్కో తెలుగు ట్రైలర్ విడుదల

ఉన్ని ముకుందన్ కథానాయకుడిగా హనీఫ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' ఇటీవల మలయాళంలో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. రూ.30కోట్లతో నిర్మించిన ఈ చిత్రం విడుదలైన వారంలో రోజుల్లోనే రూ.80కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు లెక్కగట్టాయి. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా చిత్ర ట్రైలర్ విడుదలైంది. యాక్షన్ సన్నివేశాలను పెద్ద పీట వేసినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

# పుష్ప-2 నుంచి షెకావత్ పాట విడుదల




అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయిక నటించింది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా రూ.1700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. అయితే ఈ మూవీ నుంచి ఫుల్ వీడియో సాంగ్‌లను ఒక్కొక్కటిగా వదులుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'పుష్ప రాజ్' సాంగ్‌తో పాటు 'దెబ్బలు పడతాయ్ రో.. దెబదెబ్బలు పడతాయ్ రో.. కిస్ కిస్ కిస్సిక్' సాంగ్‌లను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మూవీలో ఇంటర్వెల్ ముందు వచ్చే దమ్ముంటే పట్టుకోరా షెకావత్ పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్ అనే సాంగ్‌ను విడుదల చేసింది. థియేటర్‌లో ఉర్రుతలు ఊగించిన ఈ సాంగ్ విడుదలయ్యింది.




# మహేశ్‌బాబు మూవీలో ప్రియాంక చోప్రా

మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న ఓ చిత్రంలో ప్రియాంక చోప్రా ఛాన్స్ కొట్టేసింది. ఎంబి29'గా ఇది ప్రచారంలో ఉంది. ప్రస్తుతం సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదీ ఒకటి. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్నట్లు గతంలో వార్తలు జోరుగా ప్రచారం అయ్యాయి. ఇప్పుడు మరో నటి పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఈ సినిమాలో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు జరిపినట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో హీరోతోపాటు హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యం ఉంటుందని ప్రియాంక అయితే ఆ పాత్రకు న్యాయం చేయగలదని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆమెను తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రియాంక కూడా ఈ సినిమాలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారట. ఈ పాత్ర కోసం ఇప్పటికే ఆమె ప్రిపరేషన్ కూడా మొదలుపెట్టారట. ఇక ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# సిఎం మీటింగ్‌తో అపోహలు తొలగిపోయాయి


## సమాజానికి ఉపయోగపడే వీడియోలుచేయడంలో తప్పలేదు: తమ్మారెడ్డి



ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ వచ్చిందనే అపోహ సిఎంతో జరిగిమీటింగ్‌తో తొలగిపోయిందని నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. అది బెస్ట్ మీటింగ్ అని అక్కడికి వెళ్లినవాళ్లు నాతో చెప్పారు. ఫిల్మ్ ఛాంబర్ తరఫున మేము గతంలో ప్రభుత్వాన్ని కలిశాం. గద్దర్ అవార్డుల విషయంలో కొన్ని సలహాలిచ్చాం. గతంలో మేము కూడా కొన్ని సినిమాలకు బెనిఫిట్ షోలు వేశాం. కానీ, ఉచితంగా ప్రదర్శించాం. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది. దీని గురించి ప్రేక్షకులు, నిర్మాతలు ఆలోచించాలి. తాజాగా విడుదలైన 'పుష్ప2' అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. అంటే మనం ఇప్పటికే ఇంటర్నేషనల్ స్థాయికి చేరాం. అన్ని భాషల్లో సినిమాలు తీస్తున్నాం. ప్రేక్షకులను అలరిస్తున్నాం అన్నారు. చిత్ర పరిశ్రమలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు, నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మీడియాతో మాట్లాడారు. తాజాగా సినీ ప్రముఖులు సీఎంను కలవడం గురించి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టే అవగాహన కార్యక్రమాలపై నటీనటులందరూ వీడియోలు చేయాలని కోరారు. అందరినీ సమన్వయ పరచడానికే ఫిల్మ్ ఛాంబర్ ఉంది. తాజాగా సినీ ప్రముఖులంతా ప్రభుత్వాన్ని కలిశారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ తరఫున వెళ్లారు. తాజాగా జరిగిన మీటింగ్‌లో వాళ్లు సినిమాల గురించి మాట్లాడలేదు. ఇండస్ట్రీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం కోరడానికి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టే అవగాహన కార్యక్రమాలకు మన హీరోలందరూ సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. అది మన డ్యూటీ. మనం సినిమాతో డబ్బులు సొంతం చేసుకుంటున్నప్పుడు సమాజానికి ఎంతోకొంత ఉపయోగపడే వీడియో చేయడం తప్పులేదు. సినిమాల రిలీజ్ సమయంలోనే కాదు ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తూనే ఉండాలని నా అభిప్రాయం. లంచం తీసుకొని టికెట్ ధరలు పెంచారని వచ్చిన వార్తల గురించి ఇండస్ట్రీ ప్రముఖులతో సీఎం మాట్లాడినట్లు సమాచారం. ఇండస్ట్రీ వాళ్లకు గవర్నమెంట్ దగ్గరకు తరచూ వెళ్లాల్సిన అవసరం లేదు. ఏదైనా సమస్యలు ఉన్నప్పుడే కలుస్తాం. 'గతంలో చెన్నై నుంచి ఇండస్ట్రీ హైదరాబాద్ రావడానికి 40 ఏళ్లు పట్టింది. ఇక్కడి నుంచి మరోచోటకు వెళ్లాలన్నా అంత సమయమే పడుతుంది. చిరంజీవి కుటుంబం నుంచి మీటింగ్‌కు ఎవరూ ఎందుకు వెళ్లలేదో నాకు తెలియదు. బహుశా వారికి ఏమైనా ముఖ్యమైన పనులు ఉన్నాయేమో. ఇండస్ట్రీలో ఉన్న వారందరూ నాకు పిల్లలతో సమానం. అల్లు అర్జున్‌కు నేషనల్ అవార్డు వచ్చినప్పుడు సంతోషించాను. అలానే సంధ్య థియేటర్ ఘటనపై కూడా తాజాగా నా అభిప్రాయాన్ని చెప్పాను. నా ఉద్దేశం ఎవరినీ బాధపెట్టడం కాదు. నా పిల్లలతో సమానం కాబట్టి వాళ్ల గురించి మాట్లాడతాను. కొందరి మాట వింటే భవిష్యత్తు బాగుంటుంది. మరి కొందరికి దూరంగా ఉండండి అని చెప్పడానికి ప్రయత్నం చేస్తుంటాను' అని తమ్మారెడ్డి భరద్వాజ చెప్పారు.

# మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

- ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,డిసెంబర్28 వెలుతురు:**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు.అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు. ప్రధానిగా సింగ్ హయాంలో భారత్ ఆర్థిక అగ్ర రాజ్యం అయిందని, ఆయన విధానాలకు ఇప్పటికీ దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన తరగతుల మద్దతు లభిస్తోందని రాహుల్ గుర్తు చేశారు. కాగా, కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణిక్కం ఠాగూర్ 2016లో మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయి అంత్యక్రియల ఫుటేజ్‌ను పంచుకుంటూ, 'ఆ విధంగా ప్రవర్తించడం ఎంతో బాధిస్తోంది' అని అన్నారు. ప్రజల ఒత్తిడితోనే బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఒక స్మారకచిహ్నం నిర్మించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రకటించిందని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ఆరోపించారు.

# నితీశ్ సెంచరీ..తగ్గేదేలేదంటూ స్టైల్

- తెలంగాణ సిఎం రేవంత్‌పై అంబటి మరో కామెంట్

**గుంటూరు,డిసెంబర్28( వెలుతురు):**

భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్‌లో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి అద్భుతం సృష్టించి శతకం బాదాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకున్నాడు. సీనియర్లంతా నిరాశపర్చినా ఆసీస్ బౌలర్లను ఆడుకున్నాడు. ఒక సిక్స్, 9 ఫోర్లతో సెంచరీతో కదం తొక్కాడు. దీంతో అతడిపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి. అయితే, అతడు అర్ధ శతకం నమోదు చేసిన సమయంలో పుష్ప స్టైల్‌లో 'తగ్గేదేలే' అంటూ మేనరిజంతో సంబురాలు చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అతడి పుష్ప స్టైల్ సెలబ్రేషన్స్‌పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. 'ప్రపంచాన్నే ప్రభావితం చేస్తున్న పుష్ప.. హీరోని వేధిస్తూ తెలుగు సినిమాని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తానంటే నమ్మేదెలా అబ్బా.. ?' అంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ పోస్ట్‌కు నితీశ్ వీడియోని కూడా షేర్ చేశారు. కాగా, సంధ్యా థియేటర్ ఘటన, అల్లు అర్జున్ అరెస్టు నేపథ్యంలో రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో టాలీవుడ్ ప్రముఖులు సీఎం రేవంత్ రెడ్డిన కలిసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా కూడా అంబటి ఓ ఆసక్తికర ట్వీట్ పెట్టారు. 'పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!' అంటూ ఆయన పెట్టిన పోస్టు సంచలనం రేపింది. ఎందుకంటే.. పుష్ప-2 మూవీలో 'సోఫా' సీన్లు ఉంటాయన్న విషయం తెలిసిందే. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, అనుకూలంగా పనిచేసేవాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో పెద్ద మొత్తంలో డబ్బు ఉంచి లంచంగా ఇస్తుంటారు. ఇదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావిస్తూ.. 'సోఫా' పంపితేనే సినీ ఇండస్ట్రీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందంటూ వ్యాఖ్యానించారు. ఈ ట్వీట్ చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. 'పుష్ప వివాదానికి.. పుష్పరాజ్ తరహాలోనే పరిష్కారమా..?' అంటూ కామెంట్ల వర్షం కురిపించారు. ఇప్పుడు మరోసారి అదే తరహా ట్వీట్ పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

# 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్ రావు పిలుపు
- మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్28 వెలుతురు:**

యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు



కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం
- ఇది వైకాపా రాజ్యం అనుకుంటున్నారా?
- గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుకు పరామర్శ
- దాడి గురించి ఆరా తీసిన పవన్ కళ్యాణ్

**కడప,డిసెంబర్28 వెలుతురు:**

అహంకారంతో వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘాటుగగా హెచ్చరించారు. ఇది కూటమి ప్రభుత్వం.. వైకాపా రాజ్యం అనుకుంటున్నారా.. ఖబడ్దార్. ఇష్టారాజ్యంగా చేయలేరు. మీ అహంకారం ఎలా అణచివేయాలో మాకు తెలుసు. చేసి చూపిస్తాం. అధికారులపై దాడి చేస్తే తోలు తీస్తాం' అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. 'గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబును అమానుషంగా కొట్టారు. అధికారులపై దాడి చేయడం వైకాపాకు కొత్త కాదు. ఆధిపత్యం, అహంకారంతో అధికారులపై దాడులు చేస్తే ఎలాంటి శిక్షలు పడతాయో చూపిస్తాం. పులివెందుల నియోజకవర్గంలో ఓ రైతు కుటుంబం ఆత్మహత్యపై పవన్ స్పందించారు. ఆ ఘటన బాధాకరమని.. దీనిపై విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. రెండ్రోజుల క్రితం రైతు తన భూమి



మ్యుటేషన్ పెట్టుకున్నారని.. ఎలాంటి పరిస్థితుల్లో ఈ ఘటన జరిగిందో నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించి దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధ్యులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇదిలాఉండగా, పవన్‌ని చూసేందుకు అక్కడికి వచ్చిన పలువురు అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆయన సీరియస్‌గా మీడియాతో మాట్లాడుతున్న సమయంలో 'ఓజీ.. ఓజీ.. ఓజీ' అంటూ స్లోగన్లు చేశారు. దీనిపై ఆయన ఆగ్రహానికి గురయ్యారు. 'ఏంటయ్యా మీరు. ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు. పక్కకు రండి' అంటూ తన అసహనాన్ని తెలియజేశారు. పవన్‌కల్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉన్నారు. వరుస మీటింగ్స్, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు, దర్శక - నిర్మాతలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే పట్టాలెక్కించిన సినిమాలను పూర్తిచేస్తున్నారు. తన తదుపరి చిత్రాలు 'ఓజీ', 'హరిహర వీరమల్లు' షూట్స్‌లో వీలు కుదిరినప్పుడు పాల్గొంటున్నారు. సుజీత్ దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రమే 'ఓజీ'. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య నిర్మిస్తున్నారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం

- ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం
- తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం
- భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో జస్టిస్ ఎన్వీరమణ పిలుపు

**విజయవాడ,డిసెంబర్28 వెలుతురు:**

'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది. సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.



'తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసెలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు సాహిత్యం, వైభవం గురించి అనర్గళంగా ఇక్కడ మాట్లాడారన్నారు. తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారన్నారు. పురాణాలు, ఇతిహాసాలు దాటి ప్రజల భాషగా తెలుగు భాష మారిందన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. వాడుక భాషలో మనం ఇంకా ప్రజలకు దగ్గర కాలేదని.. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. కొన్ని దేశాల్లో వారి మాతృభాషలో విద్యాబోధన చేసి అద్భుతాలు సాధించారని వెల్లడించారు. వారి సాంకేతికతను, విజయాలను వారి భాషలోనే రాసుకున్నాయన్నారు. భవిష్యత్తుతరాలకు మాతృభాషపై ఒక గౌరవం కలిగించాయన్నారు. ఆ తరహాలో మన తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 'పర భాషను నేర్చుకోండి... వ్యామోహం పెంచుకోకండి. నా సంస్కృతి నాశనం కాకుండా చూడాలని గాంధీజీ చెప్పేవారు. మాతృభాషలో విద్యను అభ్యసించి చాలా మంది ఉన్నత స్థితికి చేరారు. పెట్టుబడిదారులు ఇంగ్లీషు భాష ఉంటేనే ఉద్యోగాలు అనే పరిస్థితి కల్పించారు. తెలుగు భాషలోచదివి... దేశ విదేశాల్లో రాణిస్తున్న వారు ఎందరో. ప్రజా బాహుళ్యంలో మాతృభాషలోనే అన్ని నిర్ణయాలు ఉండాలి. ప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలు ఇచ్చే ఆలోచన చేయాలి. తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది. మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధితో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలి' అని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు. మాతృభాషపై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. మానవ బంధాలతో కూడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయని.. కన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులు కన్నా... సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అని తెలిపారు. తెలుగు భాషను పరిపుష్టం చేయాలనే ఆలోచనపై ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని కోరారు. పత్రికలు, టీవీ ఛానళ్లు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం పాటుపడాలని.. లేదంటే భవిష్యత్తులో తెలుగు పేపర్లు, ఛానళ్లు చూసే పరిస్థితి ఉండదన్నారు. 'తమిళనాడులో అక్కడ భాషాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని.. ఆ తరహాలో మన దగ్గర పాలకులు స్పందించడం లేదు. అక్కడ ఉన్న ఐక్యత, మన దగ్గర లేదనేది వాస్తవం. కవులు, భాషాభిమానులను చూసి ప్రభుత్వాలు భయపడవు. ప్రజలను కూడా తెలుగు భాషోద్యమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రజల మద్దతుతో మన ప్రభుత్వం ఏర్పడుతుంది. తెలుగు భాషకు మద్దతు ఇచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించండి. అప్పుడే మన భాష అభివృద్ధి, వైభవం తప్పకుండా సాకారం అవుతుందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం భాష అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణచివేసేలా ఇచ్చిన జివో 85ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ కేసుపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగు భాష ప్రాధికారిక సంస్థను మళ్లీ పునరుద్ధరించాలన్నారు. 2019 కి ముందు చంద్రబాబు ఏర్పాటు చేసినా.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ మహాసభల ద్వారా కవులు, రచయితలకు ప్రోత్సాహం అందించాలని.. వారికి భాషాభివృద్ధి కోసం పని చేసేలా ప్రోత్సహించాలన్నారు. 'తెలుగువారి శక్తి... తెలుగువాడి నాడి వ్యాపించాలి.. నేను కోరుకునేది అదేనంటూ ముగించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com